నేటి దినపత్రిక సూర్య www.suryaa.com

# కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 20 నవంబర్ 2025 13 పేజీలు

సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి

# ఆకాశాన్నంటుతున్న కూరగాయల ధరలు



## -సామాన్యుల జేబులకు మంట



**సూర్య, శంకరపట్నం:**

స్థానిక మార్కెట్లల్లో కూరగాయల ధరలు భారీగా పెరిగి సామాన్యులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయి. ఏ కూరగాయ అడిగినా కిలోకు రూ. 100 పైగా చెప్పడం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇటీవల వాతావరణ మార్పులు, అతివృష్టి కారణంగా కూరగాయలు సహా ఉద్యాన పంటలకు గణనీయమైన నష్టం కలగడంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. మార్కెట్‌లో బీరకాయ, కాకరకాయ, గోబీ, పూల్‌గోబీ, టమాటా, వంకాయ, చిక్కుడు, క్యారెట్ వంటి ముఖ్య కూరగాయలు అన్ని రూ. 100 దాటడంతో వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అల్లం, పచ్చిమిర్చి ధరలు మరింత పెరిగి సామాన్యుల బడ్జెట్‌కు చేరని స్థాయిలో ఉన్నాయి. పచ్చిమిర్చి ధరలు ప్రత్యేకించి కుటుంబాలపై అదనపు భారంగా మారాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గడం, ఆదాయం పరిమితమవడంతో ప్రజలు తమ రోజువారీ ఖర్చులను నిర్వహించడంలో ఇబ్బందులు పడుతున్నారు. 2లో

### మహిళల ఉన్నతి..

# తెలంగాణ ప్రగతి

## - ఆడబిడ్డలకు సారెగా..ఇందిరమ్మ చీర

## - రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమం పైన..సచివాలయం నుండి బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, మహిళా సమాఖ్య సభ్యులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా.. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, (మిగతా 2లో)






### నక్సలైట్లు అడవుల్లో చస్తుంటే...

# అర్బన్ నక్సల్స్‌కు పదవులు



- నక్సలైట్ల తుపాకీని సమర్థించిన వాళ్లు నేరస్తులే
- మార్చిలోపు మావోయిజాన్ని పూర్తిగా అంతమొందిస్తాం
- కేంద్ర హెూం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్

**సూర్య, హుజురాబాద్**

అమాయకులైన ప్రజలను రెచ్చగొట్టి వారిని నక్సలైట్లుగా మార్చిన అర్బన్ నక్సలైట్లు అడవుల్లో వారు చస్తుంటే, వీరు పదవుల్లో (మిగతా 2లో)

# మత్స్య పథకం నిర్వీర్యం!



- చేప పిల్లల పంపిణీలో అవకతవకలు!
- నాణ్యత, పరిణామంలో తేడాలు
- మత్స్య శాఖ అధికారుల తీరుపై అనుమానాలు!
- బినామీగా ఉన్న వ్యక్తి కాంట్రాక్ట్ నిర్వహణ?
- మత్స్య శాఖ అధికారులతో కుమ్మక్కై తతంగం!
- టెండర్ దారులకు ఆసరా.. నాసిరకంగా చేపలు

**సూర్య, వేములవాడ:** 7లో

# ఆకాశాన్నంటుతున్న కూరగాయల ధరలు

(మొదటి పేజీ తరువాయి)

మాంసం, గుడ్ల ధరలు కూడా పెరగడంతో సాధారణ కుటుంబాలు కనీసం కూరగాయలు, పప్పులతో అయినా భోజనం పెట్టుకోవడానికే కష్టాలు ఎదుర్కొంటున్నాయి. ఈ పరిస్థితుల్లో “మేమేం తిని బతకాలి...?” అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రణలోకి రావడానికి ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని వారు కోరుతున్నారు. ప్రజా ప్రభుత్వం అంటూ చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం కూరగాయల ధరలను సామాన్యుల ఆదాయానికి అందుబాటులో ఉంచే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



# మహిళల ఉన్నతి..తెలంగాణ ప్రగతి

(మొదటి పేజీ తరువాయి)

వాకాటి శ్రీహరి, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రారంభించుకున్నామన్నారు. ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు . ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజక వర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు.నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలన్నారు.ఒక పండగ వాతావరణంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. మహిళల ఉన్నతి– తెలంగాణ ప్రగతి కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టండన్నారు.మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడమే కాదు.. వాటికి మహిళలను యజమానులను చేశామన్నారు. స్కూల్స్‌లో యూనిఫారం కుట్టే కుట్టుపని బాధ్యత మహిళా సంఘాలకే అప్పగించామన్నారు. ఇందిరమ్మ క్యాంటీన్లు, శిల్పారామంలో 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశాం ఆన్ లైన్ మార్కెట్ కోసం అమెజాన్ తో సంప్రదింపులు చేస్తున్నాం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు.పూర్తి వివరాలతో ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇవాల్టి నుంచి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందన్నారు.మార్చి 1 నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందన్నారు.కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇందిరా గాంధీ మహిళా శక్తి కి నిదర్శనమని తెలిపారు. ఇందిరమ్మ పేరుతో రాష్ట్రం లోని మహిళలకు ఉచితంగా చీరల పంపిణీ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చేపట్టారని పేర్కొన్నారు. మహిళా సమాఖ్యలను రాష్ట్ర ప్రభుత్వం బలోపేతం చేసేందుకు కృషి చేస్తోందన్నారు. ఆకాశమే హద్దుగా మహిళలు ఎదగడానికి మహిళలకు ఆకాశం రంగును సూచించే విధంగా నీలం రంగు చీరల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్ మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా, మండల సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# నక్సలైట్లు అడవుల్లో చస్తుంటే... అర్బన్ నక్సల్స్ కు పదవులు

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగుతున్నారని బిజెపి జాతీయ నాయకులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పౌర హక్కుల సంఘాల, ప్రజా సంఘాల నాయకుల పేరుతో అమాయక నక్సలైట్లను రెచ్చగొట్టి వాళ్ల చావులకు అర్బన్ నక్సలైట్లు కారకులయ్యారని, నక్సలైట్లు చనిపోతే వాళ్ల తల్లిదండ్రులు, భార్య, భర్తల గుండె కోత మీకేం తెలుసు....? అని అన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు అర్బన్ నక్సలైట్లు వ్యతిరేకం కాదా....?, మరి అట్లాంటప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కమిషన్ పోస్టులు, నామినేటెడ్ పదవుల్లో ఎందుకు కొనసాగుతున్నారు....? అని వారిని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయనప్పుడు మీరెందుకు ఉద్యమించడం లేదు....?, పదవులు రాగానే ప్రజా సమస్యలు మర్చిపోయారా అని అన్నారు. దళిత, గిరిజన, ఆదివాసీ అమాయకులను రెచ్చగొట్టి నక్సలైట్లుగా మార్చిన అర్బన్ నక్సలైట్లే వారి చావులకు కూడా బాధ్యత వహించాల్సిందేనని అన్నారు. ప్రభుత్వ, ప్రజా వ్యతిరేక విధానాల పై పోరాడటమే తమ సిద్ధాంతమని పదేపదే చెప్పుకునే అర్బన్ నక్సలైట్లు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎందుకు పదవుల్లో కొనసాగుతున్నారని ప్రశ్నించారు.

### - మావోయిజానికి బిజెపి వ్యతిరేకం...

మేము అధికారంలో ఉన్నా, లేకున్నా మావోయిజానికి బిజెపికి వ్యతిరేకం అని, తుపాకీ



గొట్టం ద్వారా రాజ్యాధికారం అసాధ్యం అని, ప్రజలు హర్షించబోరని చెబుతూ వస్తున్నాం అని, ఈ రోజు అదే నిజమైందని అన్నారు. కానీ మావోయిస్టుల పేరుతో అమాయకులను బలి తీసుకున్నారని, అమాయక పిల్లలను రెచ్చగొట్టి వాళ్ల ప్రాణాలను బలిగొనడానికి ప్రధాన కారణం అర్బన్ నక్సల్స్ మాత్రమే అని పేర్కొన్నారు. ఈరోజు చనిపోయిన కుటుంబాలకు ఏం జవాబు చెబుతారు....?, పిల్లలు చనిపోతే తల్లిదండ్రుల గుండె ఎంతగా శోకిస్తుందో, భర్త చనిపోతే భార్య, భార్య చనిపోతే భర్త ఎంత దు:ఖానికి గురవుతారో ఈ అర్బన్ నక్సల్స్ కు తెలియదా....? అని ప్రశ్నించారు. అర్బన్ నక్సలైట్ల విషయంలో నేను చెప్పిన మాటకు కట్టుబడి ఉంటా...! మీడియా, సోషల్ మీడియా ద్వారా రెచ్చగొడుతున్న అర్బన్ నక్సల్స్ అమాయక మావోయిస్టుల చావుకు మీరే బాధ్యత వహించాలని అన్నారు. ఈ అర్బన్ నక్సల్స్, పౌర హక్కుల సంఘం నాయకులను అడుగుతున్నా, ప్రశ్నిస్తున్న అని అన్నారు. పాలకులు, ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేపడితే, ప్రజలకు నష్టం జరిగితే ఉద్యమాలు చేయాలనే సిద్ధాంతం మీది కదా....? మరి అట్లాంటప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో నామినేటెడ్ పదవుల్లో, కమిషన్ పోస్టుల్లో ఎట్లా భాగస్వాములు అయ్యారు...? మహిళలకు నెలకు రూ. 2500లు ఇస్తామన్నారు, వృద్ధులకు రూ. 4 వేల పెన్షన్ ఇస్తామన్నారు. ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు అనేక హామీలిచ్చారు.... ఇచ్చారా...? అట్లాంటప్పుడు మీరు చేస్తున్నదేమిటి...? అందుకే అర్బన్ నక్సల్స్ పైరవీలు చేస్తూ, ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఆస్తులు కూడగట్టుకుంటున్నారని చెప్పిన అదే మాటకు కట్టుబడి ఉన్నా అని సంజయ్ స్పష్టం చేశారు. మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఆర్థిక ప్రగతిలో భారత్ ను 4వ స్థానానికి చేర్చాం అని అన్నారు.

### - అడవిలో అన్నలు ఆలోచించండి...

అడవులో అన్నలకు విజ్ఞప్తి చేస్తున్నా.... అర్బన్ నక్సల్స్ మిమ్ముల్ని రెచ్చగొడుతున్నారు, వాళ్లు ఆస్తులు కూడగడుతూ పదవులు అనుభవిస్తున్నారని, వాళ్ల మాటలు నమ్మి మోసపోవద్దని బండి సంజయ్ కోరారు. అమిత్ షా ఒక్క మాట ఇస్తే తప్పరని, వచ్చే మార్చి నాటికి మావోయిజాన్ని పూర్తిగా అంతం చేస్తాం అని, దయచేసి ఇప్పటికైనా నక్సలైట్లంతా లొంగిపోవాలని అన్నారు. వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా సాయం అందిస్తాం అని, సంతోషంగా జీవించవచ్చని అన్నారు. నక్సలిజాన్ని ఎవరు సమర్థించినా వాళ్లు కూడా నేరస్తులే అని, మావోయిస్టులే తుపాకులు వదిలి జన జీవన స్రవంతిలో కలుస్తుంటే, అందుకు భిన్నంగా అర్బన్ నక్సల్స్ తుపాకులు పట్టండి, మావోయిస్టుల్లో చేరండి అంటే... ఊరుకుంటామా....? అది సమర్థనీయమా...? వారి విజ్ఞతకే వదిలేస్తున్నా అని అన్నారు.



# మత్స్యకారుల కుటుంబానికి ప్రభుత్వం అండ

## - సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్

**సూర్య ఎండపల్లి /వెల్గటూర్**

వెల్గటూర్ మండలంలోని స్తంభంపల్లి గ్రామంలో గురువారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 100% సబ్సిడీపై ఉచిత చేప పిల్లల విడుదల కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా అధికారులతో కలిసి పాల్గొనీ చేప పిల్లలను గ్రామ చెరువులో నేరుగా విడుదల చేశారు.అలాగే అనం తరం వెల్గటూర్ మండలానికి చెందిన 29 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన మంజూరు పత్రాలు అధికారులతో కలిసి అందజేశారు కార్యక్రమానికి ముందుగా మంత్రి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ,మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో చేపల పెంపకం కీలక పాత్ర పోషిస్తోంది. అందుకే ప్రభుత్వం 100% సబ్సిడీతో చేప పిల్లలను పంపిణీ చేస్తోంది..మత్స్యకార కుటుంబాల ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి గ్రామానికి విస్తరిస్తాం.స్తంభంపల్లి గ్రామం మత్స్యోత్పత్తిలో మరింత అభివృద్ధి చెందాలని ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శేఖర్, మండల అధికారులు పిసిసి కార్యవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

## - కాంగ్రెస్ శ్రేణుల ఘన నివాళి

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలో బుధవారం స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీఉ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహంకాళి గుడి వద్ద ఇందిరమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళుల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత నారీ శక్తిని చాటి చెప్పిన గొప్ప నాయకత్వం విప్లవాత్మక నిర్ణయాలతో దేశాన్ని నడిపిన ధీరత్వం ఇందిరా గాంధీ అని వారన్నారు. సంక్షోభాలను సవాళ్లగా స్వీకరించి గెలిచిన సంకల్పం దేశ ప్రగతి పేదల అభ్యున్నతి చెరగని సంతకం భారత తొలి మహిళా ప్రధాని భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషదాయకం అన్నారు. పేదరిక నిర్మూలన చేసి పేదవారు ఉండకూడదనే ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి గూడు, గూడు ఉండాలని చేసినటువంటి గొప్ప మనిషి ఇందిరా గాంధీ అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రో%శీ%డి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బ్లాక్ఉ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు బింగి మహేష్, కూరగాయల కొమరయ్య, చిలుక రమేష్, పులి రాంబాబు, ఇప్పపుల అజయ్, తోట రాజు, ముప్పిడి శ్రీధర్, ముంజ ఉమేందర్, వస్తాది కృష్ణ, సాబీర్, కోయల్ కార్ మస్తాన్, కోలకాని రాజు, నాగుల రాము, నాగుల విష్ణు, అబ్దుల్ రజాక్, సాయిని అంజయ్య, కట్కూరి శ్రీనివాస్, అంబాటి చందు, న్యాత నవీన్, బో%శీ%దిల మహేష్, ఇర్ఫాన్, షహీద్, మరిపెల్లి రాజు, వలి, మైలారం రాము, రమేష్, పోకల అశోక్, తదితరులు ఉన్నారు.



# ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు అనేక సంక్షేమ పథకాలు

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - ముఖ్యమంత్రి సహానిధి, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ**

**సూర్య, వేములవాడ**

వేములవాడ అర్బన్, రూరల్, పట్టణ పరిధిలో మంజూరైన ముఖ్యమంత్రి సహానిధి, కళ్యాణ లక్ష్మి చెక్కులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వేములవాడ అర్బన్ మండలానికి చెందిన 19 మంది, రూరల్ మండలానికి చెందిన 15 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, అర్బన్ మండల పరిధిలో 23 మంది లబ్దిదారులకు 9.10 లక్షలు, పట్టణ పరిధిలో 27 మంది లబ్ధిదారులకు 12.87 లక్షలు, రూరల్ పరిధిలో 27 మంది లబ్ధిదారులకు 9. 97 లక్ష చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలకు అనేక పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. దేశం కోసం ఇందిరమ్మ తన ప్రాణ త్యాగం చేశారని, రాష్ట్రంలో వారు అమలు చేసిన పథకాలు నేటికి అమలు అవుతున్నాయని వెల్లడించారు.ఇందిర గాంధీ అలోనలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన చేస్తున్నారని, ఆనాడు ఇచ్చిన



హామీలు అమలు చేస్తూ ముందుకు పోతున్నామని స్పష్టం చేశారు. ఆనాడు వైఎస్ రాజశేఖరరెడ్డి ఉచిత విద్యుత్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారని, అవి నేటికి కొనసాగుతున్నాయని, ప్రజా ప్రభుత్వంలో ఉచిత విద్యుత్తు, ఆర్టీసీ బస్ లో మహిళకు ఉచిత ప్రయాణం,500 సిలిండర్,ఆరోగ్య శ్రీ 10 లక్షలు,ఏక కాలంలో రుణ మాఫీ చేయడం జరిగిందన్నారు.బడుగు బలహీన వర్గాలకు అండగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.రాష్ట్రంలో శ్రీరామ్ సాగర్ జూరాల, శ్రీశైలం ప్రాజెక్టు, నాగుర్జున సాగఆర్, ఓఆర్ఆర్ ఎయిర్పోర్ట్ వంటి అనేక ప్రాజెక్టులు కాంగ్రెస్ పార్టీ నిర్మించిందని, గత 60 సంవత్సరాలలో సుమారు 20 మంది ముఖ్యమంత్రులు చేయలేని అప్పు కేసీఆర్ పది ఏండ్లలో చేశారన్నారు.కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచారని, రాష్ట్రంలో కేసీఆర్ 8 లక్షల కోట్లు అప్పులు చేశారని గుర్తుచేశారు.మహిళా అభ్యున్నతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తానని మోసం చేసిందన్నారు.గత ప్రభుత్వం కనీసం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని వ్యాఖ్యానించారు.ప్రజలకు సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని, ఇళ్లు లేనివారికి తప్పకుండా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఇందిరమ్మ కమిటీ సభ్యులు కృషి చేయాలని, ఆనాడు మీకు ఇచ్చిన మాట ప్రకారం నేడు అండగా నిలబడుతున్నానని గుర్తు చేశారు. వేములవాడ రాజన్న ఆలయాన్ని పట్టణానాన్ని అభివృద్ధి చేస్తున్నామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు మహిళా స్వశక్తి సంఘ సభ్యులకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

## నెహ్రూనగర్ ప్రభుత్వ పాఠశాలలో నేషనల్ ఎగ్ డే సెలబ్రేషన్స్

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని నెహ్రూ నగర్ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం నేషనల్ ఎగ్ డే సెలబ్రేషన్స్ నిర్వహించారు. వెంకటేశ్వర హేచరీస్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ బి.వి రావు పుట్టినరోజు పురస్కరించుకొని నెహ్రూ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని 170 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులకు రెండేసి కోడిగుడ్లను వెన్ కాబ్ బ్రాంచ్ మేనేజర్ రాజి రెడ్డి అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసాల హరిప్రసాద్ బివి రావుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కోడుగుడ్డు లోని పోషక విలువల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వెంకాబ్ మార్కెటింగ్ ఇన్చార్జ్ తోపాటు ఉపాధ్యాయులు రజిత, లావణ్య, ప్రవళిక, చందన,కరుణ పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన పద్మశాలి సంఘం కార్యవర్గం

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



నూతనంగా ఎన్నికైన సిరిసిల్ల పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యులు బుధవారం కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కరీంనగర్ లోని కేంద్రమంత్రి స్వగృహంలో సిరిసిల్ల పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు దూడం శంకర్ నేతృత్వంలోని కార్యవర్గ సభ్యులు బండి సంజయ్ ని కలుసుకొని సిరిసిల్ల పద్మశాలి సంఘ అభివృద్ధికి,మార్కండేయ దేవాలయం నిర్మాణానికి సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ పద్మశాలి సంఘ కార్యవర్గాన్ని శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ రాష్ట్ర నాయకులు అన్నల్ దాస్ వేణు, సిరిసిల్ల పద్మశాలి సంఘం అధ్యక్షుడు దూడం శంకర్,ప్రధాన కార్యదర్శి మండల సత్యం,ఉపాధ్యక్షులు డా.గాజుల బాలయ్య, మోర రవి,క్యాషియర్ యెల్లే శ్రీనివాస్, సహాయ కార్యదర్శి కోడం శ్రీనివాస్ తదితరులు బండి సంజయ్ ని కలిసిన వారిలో ఉన్నారు.

## అట్టహాసంగా టేబుల్ టెన్నిస్ పోటీలు ప్రారంభం

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం మినీ స్టేడియంలో టేబుల్ టెన్నిస్ క్రీడా పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.రాజన్న సిరిసిల్ల జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా టేబుల్ టెన్నిస్ పోటీలను బుధవారం జిల్లా డివైఎస్ఓ రాందాస్ ప్రారంభించారు.ఈ పోటీల్లో సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఉన్న అండర్ 11, 13, 15, 17, 19 విభాగాలతో పాటు సీనియర్స్ మెన్,ఉమెన్ కేటగిరీలకు చెందిన బాల బాలికలు, పురుషులు,మహిళలు సహా సుమారు 80 మంది క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివైఎస్ఓ రాందాస్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, క్రీడాకారులు గెలుపోటములు సమానంగా తీసుకోవాలని, ఓడినవారు నిరుత్సాహపడకుండా మళ్లీ గెలవడానికి ప్రయత్నం చేయాలని అన్నారు. అనంతరం గెలుపొంది రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ప్రభాకర్ మెడల్స్ ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు మొహమ్మద్ అజీమ్ ఉద్దీన్, కార్యదర్శి మొహమ్మద్ మునీరుద్దీన్,అబ్జర్వర్‌గా పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ ప్రధాన కార్యదర్శి బొల్లి సత్యనారాయణ హాజరయ్యారు. అదేవిధంగా అగ్రికల్చర్ డిగ్రీ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్ రమేష్, ఫిజికల్ డైరెక్టర్ సరిత, వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్ పై దాడి పట్ల మంత్రి పొన్నం సీరియస్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామం వద్ద ఆర్టీసీ డ్రైవర్ పై జరిగిన దాడిని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు. విధుల్లో ఉన్న ఆర్టీసీ ఉద్యోగి పై ఉద్దేశ్య పూర్వకంగా దాడి చేయడం హేయమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ తో మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోన్ లో మాట్లాడారు. ఆర్టీసీ డ్రైవర్ పై దాడి చేసిన వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా రవాణా వ్యవ స్థలో ప్రయాణికుల కోసం నిరంతరం శ్రమిస్తున్న ఆర్టీసీ సోదరులపై దాడిని ఉపేక్షించేది లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకుంటామని ఆర్టీసీ ఉద్యోగులకు మంత్రి పొన్నం ప్రభాకర్ మనోధైర్యాన్ని ప్రకటించారు.

## నారీ ఆరోగ్యంకై మహిళా కాంగ్రెస్ కృషి

**-మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత**

**-నారి మహిళా ఆరోగ్య సంకల్పం లో భాగంగా సానిటరీ న్యాప్ కిన్స్ పంపిణి**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



రాష్ట్రంలోని మహిళల ఆరోగ్య పరిరక్షణకు మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో తమ వంతు కృషి చేస్తున్నామని రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత నలినీకాంత్ అన్నారు. ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కలంబా, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు ఆదేశాల మేరకు సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూ నగర్ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం విద్యార్థినులకు సానిటరీ నాప్కిన్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాముని వనిత మాట్లాడుతూ కేంద్ర నారీ మహిళా ఆరోగ్య సంకల్పం ప్రియదర్శిని ఉడాన్ ( సానిటరీ న్యాప్ కిన్ ) కార్యక్రమం లో భాగంగా విద్యార్థులకు శానిటరీ నాప్కిన్స్ పంపిణీ చేస్తున్నా మన్నారు. మహిళా ఆరోగ్యం, బాలికల రక్షణ దృష్ట్యా జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉచితంగా శానిటరీ ప్యాడ్స్ ను పంపిణి చేయడం జరుగుతోందని వివరించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం మహిళలు మహిళలు, పిల్లలు సురక్షితంగా ఉండడం తో పాటు, క్యాన్సర్ మరియు రిప్రోడక్టివ్ సమస్యలను నివారించడమని కాముని వనిత వివరించారు. .ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఏఎంసీ చైర్మన్ స్వరూప తిరుపతిరెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ కోడం అరుణ, వైస్ ప్రెసిడెంట్ కోడం రోజా, టౌన్ జనరల్ సెక్రెటరీ , రజని, వార్డ్ అధ్యక్షురాలు, కాంగ్రెస్ మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

## అపెరల్ పార్క్ లో పరిశ్రమలు సందర్శించిన ఇంచార్జి కలెక్టర్

**-వస్త్ర ఉత్పత్తుల తయారీ పరిశీలన**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్ లో ఏర్పాటు చేసిన గ్రీన్ నీడిల్, టెక్స్ పోర్ట్ పరిశ్రమలను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పరిశ్రమల్లో వస్త్ర తయారీ దశలను మొత్తం పరిశీలించారు. ఎక్కడికి ఎగుమతి చేస్తారో వివరాలు తెలుసుకున్నారు.అక్కడ పనిచేస్తున్న కార్మికులతో మాట్లాడారు. ఎంత మంది పనిచేస్తున్నారు? ఎక్కడి నుంచి వస్తున్నారు ఎన్ని గంటలు పని చేస్తారు ఎంత వేతనం అందుతుంది ఇక్కడి దాకా ఎలా వస్తారు తదితర అంశాలపై వారిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం అపెరల్ పార్క్ లో ఉన్న వీవింగ్ షెడ్లను పరిశీలించారు. ఎంత విస్తీర్ణంలో కట్టారో చేనేత జౌళి శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ ఏడీ రాఘవరావు, తహసిల్దార్ మహేష్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

## కరాటేలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**సూర్య, వేములవాడ**



ఈ నెల 18న మంచిర్యాలలో జరిగిన రాష్ట్ర స్థాయి కుంఫూ, కరాటే పోటీలలో వేములవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కృష్ణ చైతన్య బంగారు పతకం సాధించి ప్రథమ స్థానం పొందా డని, ప్రదీవార్, సృజన్ రెండవ స్థానం దక్కించుకొని వెండి పతకం సాధించినట్లు సాధించారని పిడి హమీద్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులుపి రాజరత్నం విద్యార్థులను ఆభినంధించారు. ఈ కార్యక్రమంలో కె రవీంధీర్, చంద్రమౌళి, బాలకృష్ణ, శీరోమణి తదితరులు పాల్గోన్నారు.

# సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలి

**-జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంత ర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవంలో జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నా రు.ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ వయో వృద్ధుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, వారికి అన్నివేళలా అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ కుటుంబంలోని పిల్లలు మంచి మార్గంలో నడిచేలా గైడ్ చేయడంలో వయోవృద్ధులు కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. వయో వృద్ధులు తెలియజేసిన సమస్యలలో జిల్లా యంత్రాంగం పరిధిలోని సమస్యలను సంపూర్ణంగా



పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామనిజిల్లా కలెక్టర్ తెలిపారు. బ్యాంకులలో వయో వృద్ధులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆర్.బి.ఐ నిబంధనలు ప్రకారం రుణాల జారీ అవకాశాలు పరిశీలిస్తామని తెలిపారు. వృద్ధులు తమ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం పనితీరు పట్ల ఏదైనా సలహాలు ఉంటే తెలియ జేయాలని, వాటిని సానుకూల దృక్పథం తో తీసుకొని పాటించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వయో వృద్ధులు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని, నలుగురితో స్నేహ పూర్వకంగా ఉండాలని, వీలైనంత వరకు తమ పనులు తామే చేసుకోవాలని నవ్వుతూ ఉండాలని కలెక్టర్ కోరారు. సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అంతకుముందు జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ ద్వారా గత సంవత్సరం నుండి ఇప్పటి వరకు నిర్వహించిన కార్యక్రమాల వివరాలను, వృద్ధులకు చట్టాలపై సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు వివరించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వృద్ధులు చట్టాలలో చేయవలసిన మార్పులపై, సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై తమ అభిప్రాయాలను సభా దృష్టికి తీసుకొని వచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు బి. ఎస్ లత, బి. రాజ గౌడ్, జిల్లా సంక్షేమ అధికారి బోనగిరి నరేష్, డి.ఆర్.డి.ఓ రఘువరన్, డిప్యూటీ డి ఏం ఎచ్ వోశ్రీనివాస్,వయోవృద్ధులు, వయో వృద్ధుల ఆశ్రమాలు నిర్వహించు నిర్వాహకులు  తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య మేడిపల్లి**



ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఏనుగు రమేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవ్ వినోద్ కుమార్ యాదవ్ ల ఆధ్వర్యంలో బుధవారం రోజు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 108వ జన్మదిన వేడుకలు స్థానిక మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల ప్రెసిడెంట్ ఏనుగు రమేష్ రెడ్డి మాట్లాడు తూ ఇందిరాగాంధీ పేదరిక నిర్మూలన కోసం అనేక పథకాలు రూపొం దించి ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న వీరనారి ఉక్కు మహిళ భారతరత్న ఇందిరాగాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, ఎస్సీ సెల్ మండల ప్రెసిడె ంట్ మేదరి లాజర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మార్గం నర్సారెడ్డి, ముస్లిం జలంధర్ గౌడ్, మరి పెల్లి స్వామి గౌడ్, వేముల లింబాద్రి, డప్పు ప్రేమ్ సాగర్, మేదరి రాజన్న, దేశెట్టి గంగాధర్, పానుగంటి రాజేష్, ఎండి యూసుఫ్, ఎదలాపురం వేణు, రాగుంట్ల స్వామి లు పాల్గొన్నారు.

## మెరుగైన సేవలు అందించాలి

**- నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు**

**సూర్య మెట్‌పల్లి:-**



ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తేనే ప్రజల్లో గుర్తింపు ఉంటుందని నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవ స్థాపకులు డాక్టర్ రఘు అన్నారు. ఇటీవల పట్టణంలో మహదేవ్ ఆసుపత్రి ప్రారంభం జరగగా ఆసుపత్రి వైద్యులు దీపక్ ఆహ్వానం మేరకు బుధవారం ఆస్పత్రిని సందర్శించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం డాక్టర్ రఘును డాక్టర్ దీపక్ కుమార్ శాలువతో సన్మానించారు. డాక్టర్ రఘు మాట్లాడు తూ. కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ప్రజలకు అందించడానికి నూతనంగా ఆసుపత్రిని ప్రారంభించడం అభినందనీయమన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందు లేకుండా వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో స్థానిక నాయకులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సూర్య మేడిపల్లి**



భీమారం– మండలంలోని కమ్మరిపేట గ్రామానికి చెందిన చుక్క రాజేశం, రాగోజిపేట గ్రామానికి చెందిన చిలివేరి నరసయ్య లు ఇటీవల అనారోగ్యం తో మరణించగా బుధవారం రోజు భీమారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పరామర్శించి ఆ కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమండ్ల లక్ష్మణ్, రెడ్ల మధు, బొమ్మెన ప్రశాంత్, చెక్కపల్లి సంజీవ్, ఏనుగంటి హరీష్, భూరం అరుణ్, పడాల వెంకటాచారి, బాలసాని మారుతి గౌడ్, లక్మల రాజన్న లు పాల్గొన్నారు.

## పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు


**సూర్య మేడిపల్లి**



మండలంలోని కల్వకుంట గ్రామానికి చెందిన ఎండి ఫిరోజ్ తల్లి ఇటీవల మరణించగా బుధవారం రోజు మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఏనుగు రమేష్ రెడ్డి స్థానిక మండల నాయకులతో కలిసి ఫిరోజ్ కుటుంబాన్ని పరామర్శి ంచారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ కుమార్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి చేపూ రి నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెం ట్ గడ్డం జలంధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి మొబైల్ పాషా, యూసుఫ్, ఎడ్ల లక్ష్మీనరసయ్య లు పాల్గొన్నారు.

## జువ్వాడి నర్సింగరావును సన్మానించిన కాంగ్రెస్ శ్రేణులు

**సూర్య కోరుట్ల**



జూబ్లీహిల్స్ శాసనసభస్థానానికి ఇటీవలే జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అదిష్టానం తనకు అప్పగించిన బాధ్యతను విజవంతంగా పూర్తి చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపులో కీలక భూమిక నిర్వహించి మొదటి సారి నియోజకవర్గంకు వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నయీమ్ మెట్టుపల్లి మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి ఆకుల లింగారెడ్డి రాంప్రసాద్ కరుణాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల పురాతన కోట బురుజుల పరిరక్షణకు 22న అఖిల పక్ష ధర్నా

**సూర్య కోరుట్ల**



కోరుట్ల పట్టణ చారిత్రక వారసత్వంగా నిలిచిన పురాతన కోట బురుజులు, వాటి స్థలాలు, మెట్ల బావి (కోనేరు) సంరక్షణ కోసం అఖిల పక్షాలు మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 22న ధర్నా నిర్వహించ నున్నట్లు కన్వీనర్ చెన్న విశ్వనాథం తెలిపారు. కోరుట్లలోని సి. ప్రభాకర్ భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన అధ్యక్షత వహించారు.నేతలు మాట్లాడుతూ 10వ శతాబ్దానికి చెందిన చాళుక్య–కాకతీయ కాల కోనేరు తీవ్ర నిర్లక్ష్యంతో శిధిలావస్థకు చేరిందని, పట్టణ ప్రతీకగా నిలిచిన బురుజులు కూడా కూలిపోయే ప్రమాదంలో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చారిత్రక నిర్మాణాల పరిరక్షణకు కలిసి పోరాటం అవసరమని నిర్ణయించారు.సమావేశంలో చెన్న విశ్వనాథం (CPI జిల్లా కార్యదర్శి), పేట భాస్కర్ (JAC అధ్యక్షులు), మహమ్మద్ ముజాహిద్ (సమాజ్‌వాది పార్టీ రాష్ట్ర కార్యదర్శి & యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్), తుమ్మనపల్లి శ్రీనివాస్ బాబు (తెలుగుదేశం పార్టీ అథాక్ మెంబర్), పోతని సత్యం (బీఆర్ఎస్), ఎం.డి. అన్వర్, భూపెల్లి నగేష్, రాస భూమయ్య, సుతారి రాములు (AITUC), ముక్రం, రాసకొండ పెద్ద దేవన్న తదితరులు పాల్గొన్నారు. ప్రజలు చారిత్రక వారసత్వ పరిరక్షణకి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

## ఎక్సైజ్ స్పెషల్ పార్టీ అధికారుల తనిఖీ

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎక్సైజ్ స్పెషల్ పార్టీ అధికారుల ఆధ్వర్యంలో కల్లు తనిఖీ చేశారు. మండలంలోని కొల్వాయి గ్రామం లో  కల్లు మండవల లో కల్లు షాంపిల్స్ సేకరించి ప్రయోగాత్మకంగా తనిఖీ చేసి పరీక్షించరు. తనిఖీలలో ఎలాంటి మత్తు పదార్థాలు కల్లులో కలవలేదని నిర్ధారించారు. ఎక్సైజ్ అధికారులు కల్లు తనికి తర్వాత నిర్ధారణ చేస్తూ ఆరోగ్యానికి హాని చేసే మత్తు పదార్థాలను వినియోగించకుండా నిరంతరం నిగా ఉంచి తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. కోల్వాయి గౌడ సంఘం కుల పెద్దమనిషి పెద్ద గౌడు రామచంద్రం గౌడ్ ఆధ్వర్యంలో తనిఖీ బృందంతో పాటు అన్ని కల్లు మండవలు సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెద్దగౌడ్ రామచంద్రం మాట్లాడుతూ మండలంలో కోల్వాయి గ్రామంలో ఎటువంటి కల్తీ లేని శుద్ధమైన కళ్ళును గౌడ కులస్తుల ద్వారా సేకరిస్తున్నామని, ప్రజల ఆరోగ్యమే తమకు ముఖ్యమని మత్తుపదార్థాలకు బానిస కాకుండా శుద్ధమైన ఆరోగ్యాన్ని కలగజేసే ఈతకల్లు తాటికల్లు, సేవించడం మంచిదని ఈరోజు ఎక్సైజ్ పార్టీ తనిఖీ ద్వారా తమ గ్రామంలో శుద్ధమైన ఎటువంటి కల్తీ లేని కల్లు అందిస్తున్నట్టు నిర్ధారణ జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఏ మజీద్ ఎస్ఐ,  సిబ్బంది జాన్, హెడ్ కానిస్టేబుల్ మహమ్మద్ గోరి, వినయ్, రజిత, కానిస్టేబుల్స్ దగ్గర గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా మహిళా శిశు దివ్యాంగులు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆద్వర్యం లో అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం నిర్వహిం చారు. కార్యక్రమంలో  జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ,జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్,అదనపు కలెక్టర్ లు బీఎస్ లత, రాజ గౌడ్,  జిల్లా సంక్షేమ శాఖ అధికారి డా.బోనగిరి నరేష్ డిప్యూటీ DMHO శ్రీనివాస్ డా.మోహన్ రెడ్డి,హరి అశోక్ కుమార్,అధికారులు, సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ పంట సాగుతో అధిక లాభాలు

## - రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది - పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

రైతులు ఆయిల్ ఫామ్ పంట సాగు తో అధిక లాభాలు పొందవచ్చునని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. బుధవారం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రం లోని రైతు వేదికలో సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో 72 వ అఖిల భారత సహకార వారోత్సవాల సంద ర్భంగా ఆయిల్ ఫామ్ సాగు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ముఖ్యఅతిథిగా హాజరై ఆయిల్ ఫామ్ సాగు పై రైతులకు అవగాహన కల్పించా రు. ముందుగా అవగాహన సదస్సు కు విచ్చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు ను సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయిల్ ఫామ్ సాగు పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ రైతుల అభివృద్ధే సహకార సంఘా ల అసలైన లక్ష్యమన్నారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సన్న, చిన్న కారు రైతుల కోసం సహకార సంఘాలు ఏర్పాటు చేసి సబ్సిడీ ద్వారా విత్తనాలు ,వ్యవసాయ పనిముట్లు అందించి రైతుల ఆర్థికంగా బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నాయన్నారు. రైతులు ఆయిల్ ఫామ్ సాగు



చేస్తే ఖర్చు తక్కువతో ఆదాయం ఎక్కువగా వస్తుందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఆయిల్ ఫామ్ మొక్కలను ఉచితంగా అందిస్తుందని 90 శాతం సబ్సిడీపై డిప్ ఇరిగేషన్ అందిస్తుందని పేర్కొన్నారు. చీడ పీడల బెడద ఉండదని తుఫాను లాంటి వాటిని సైతం తట్టుకుంటుందని, మొదటి మూడు సంవత్సరాలు అంతర్ పంటలు వేసుకోవచ్చని సూచించారు.. రైతులు వరితో పాటు ఆరుతడి పంటలకు ప్రాధాన్యతను ఇవ్వాలని, ఆరుతడి పంటల ద్వారా అధిక లాభాలు అర్జించవచ్చని పేర్కొన్నారు. ప్రతి పంట వరి వేయడం ద్వారా భూమిలోని సారవంతం పూర్తిగా పోయి భూములు సౌడు భూములుగా మారుతున్నాయ న్నారు. సేంద్రియ ఎరువుల ద్వారా భూములు సారవంతంగా మారే అవకాశాలు ఉన్నాయని అధిక యూరియా వాడడం ద్వారా దిగుబడులు సైతం తగ్గుతున్నాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పత్తి రైతులు పండించిన పంటను రైతుల వద్ద నుంచి సిసిఐ ద్వారా 6,7 క్వింటాళ్ల పత్తి మాత్రమే తీసుకుంటామని నిబంధన పెట్టడం కేంద్ర ప్రభుత్వ నియంత్రణ పాలనకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమ కోసం నిరంతరం కృషి చేస్తుంటే వ్యవసాయంపై అవగాహన లేని బిఆర్ఎస్ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడి తేనే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఓడించారని స్థానిక ఎన్నికల్లో సైతం బిఆర్ఎస్ పార్టీకి అదే గతి పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, సహకార సంఘం జిల్లా అధికారి శ్రీమాల, సింగిల్ విండో చైర్మన్ చదువు రామ చంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, ఓదెల ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు గాజనవేన సదయ్య, మండల వ్యవసాయ అధికారి నాగార్జున, మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, మాజీ ఎంపిటిసి బంగారు రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు సొన్నాయి టెంకం శివరామకృష్ణ, మార్కెట్ డైరెక్టర్లు , నాయకులు చలిగంటి రామచంద్రం, ఎనగంటి రవి ,మల్ల మ్మ, సంపత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన

# మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్


**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మంగపేట వెన్నంపల్లి గ్రామాల్లో కూనారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ పరిచిలించారు. ఈ సందర్భంగా కొను గోలు కేంద్రాల్లో ధాన్యాన్ని తూకం వేస్తున్న హమాలీలతో, రైతులతో మాట్లా డారు. బస్తా 41 కిలోల కంటే ఒక్క గింజ కూడా ఎక్కువ తూకం వేయకూ డదని, రైతులకు ఎప్పటికప్పుడు ట్రక్ షీట్ అందించాలని, కావ లసిన సదుపాయాలను ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. కొను గోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు తలెత్తుతే తమ దృష్టికి తీసుకు రావా లని రైతులకు తెలిపారు. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు, రైతులు ఉన్నారు.

## ఇళ్ల స్థలాల కోసం ఎమ్మెల్యేకు మాస్టి కులస్తులం మొర

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



మండల కేంద్రంలోని మాస్టి కులస్తులు ఇళ్ల స్థలాలు ఇప్పించాలని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ను కోరారు. బుధవారం పెద్దపెల్లి ఎమ్మెల్యే కాల్వ శ్రీరాంపూర్ మండల ంలో పర్యటించిన సందర్భంలో ఎమ్మె ల్యేను కలిసి మాస్టి కులస్తులు ఇళ్ల స్థలాల కోసం వినతిపత్రం అందజేసి వేడుకున్నారు. పాండవుల గుట్ట సమీ పంలో సర్వే నెంబర్లు 597, 598 లలో జంగల్ కటింగ్ చేసుకు న్నామని సుమారు 60 కుటుంబాలకు ఇళ్ల స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నా మని, ఇళ్ల స్థలాలు ఇప్పించండి కాలనీకి మీ పేరు విజ్జన కాలనీగా నామ కరణం చేసుకుంటామని విజయ రమణారావుతో తెలిపారు. ఎన్ని ప్రభుత్వా లు మారిన తమను ఎవరు పట్టించుకోవడంలేదని గూడు లేక తీవ్ర ఇబ్బం దులు పడుతున్నామని పెద్ద మనసుతో మాకు ఇళ్ల స్థలాలు ఇప్పించా లని మాస్టి సంఘం నాయకులు ఎమ్మెల్యే ను కోరారు. మాస్టి సంఘం రాష్ట్ర అధ్యక్షులు దంతెనపల్లి చిన్నస్వామి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షు డు దంతెనపల్లి ధర్మయ్య, నాయకులు రాజేందర్, గోపి ,రాజయ్య, సార య్య, సంపత్, రాజు, స్వరూప, లక్ష్మి ,రాజశేఖర్, సమ్మయ్య, అజయ్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వయో వృద్ధుల సమస్యల పరిష్కారానికి కృషి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అదనపు(రెవిన్యూ) కలెక్టర్ డి.వేణు అన్నారు. బుధవారం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవంలో అదనపు కలెక్టర్ డి.వేణు పాల్గొన్నారు. కుటుంబంలోని పిల్లలు మంచి మార్గంలో నడిచేలా గైడ్ చేయడంలో వయోవృద్ధులు కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. వయో వృద్ధులు తెలియ జేసిన సమస్యలలో జిల్లా యంత్రాంగం పరిధిలోని సమస్యలను సంపూర్ణ ంగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు. వృద్ధులు తమ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం పనితీరు పట్ల ఏదైనా సలహాలు ఉంటే తెలియజేయాలని, వాటిని సానుకూల దృక్పథంతో తీసుకొని పాటించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని అన్నారు. అనంతరం వయో వృద్ధులను అదనపు కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, అదనపు డి.ఆర్.డి.ఓ రవీందర్, వయోవృద్ధులు, వయో వృద్ధుల ఆశ్రమాలు నిర్వహించు నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## బీ.ఎస్.పీ పార్టీ లో చేరిక

**సూర్య, సెంటినరీకాలనీ**




మంథని నియోజకవర్గ రామగిరి మండలం కల్వచెర్ల (గొల్లపల్లె) గ్రామానికి చెందిన జంగ లక్ష్మణ్ యాదవ్ బహుజన సమాజ్ పార్టీ లో బుధవారం చేరారు. ఈ మేరకు బహుజన సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంఛార్జి జనగామ రవికుమార్ కండువా కప్పి ఆయ నను పార్టీ లో కి ఆహ్వానించారు. లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ పూలే, అంబేద్కర్ ల సిద్ధాంతానికి ఆకర్షితు డనై చేరడం జరిగిందని, నావంతుగా పార్టీ నీ ప్రజల్లోకి తీసుకెళతానన్నారు.

## యాదవుల సంప్రాదాయాలను తెలిపేలా సదర్ ఉత్సవాలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




యాదవుల సంప్రదాయాలను ప్రపంచానికి తెలిపేలా సదర్ ఉత్సవాలను చేపట్టనున్నట్లు సదర్ ఉత్సవ సమితి పెద్దపల్లి జిల్లా చైర్మన్ మేకల విజయ్ కుమార్ యాదవ్ తెలిపారు. ఈమేరకు ప్రెస్ క్లబ్బులో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు సంఘ నాయకులతో కలిసి విజయ్ మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నవంబర్ 29న సదర్ ఉత్సవాలను చేపట్టనున్నట్లు తెలిపారు. ఉత్సవాన్ని విజయవంతం చేయడ ంలో భాగంగా భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రకటించారు. జిల్లాలోని యాదవ సంఘాల నేతలు, కులబాంధవులు, యువజన కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి సదర్ ఉత్సవాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపుని చ్చారు. ఈ సమావేశంలో సభ్యులు రాజం మహంతక్రిష్ణ యాదవ్, పెంజర్ల రాకేష్, ఆవుల సంతోష్, కొమ్మ సతీష్, నర్ర సాయిక్రిష్ణ, పోలు రాజు, మానుక శ్రీనివాస్, కత్తెర్ల కొమురయ్య, రాజం శివరామక్రిష్ణ, శిలారపు మహేష్, చిటవేన ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రిటీష్ మూకలపై తిరగబడ్డ వీరవనిత ఝాన్సీలక్ష్మీబాయి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




విదేశీయుడెవరూ నాదేశాన్ని ఆక్రమిం చుకోలేడని కథనరంగంలో సింహం లా గర్జించిన వీరవనిత ఝాన్సీ కీ రాణి లక్ష్మీబాయి అని స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్ ఎస్ఎఫ్డి రాష్ట్ర కోకన్వీనర్ మారం సందీప్ అన్నారు. లక్ష్మీబా యి 196వ జయంతిని పురస్కరించుకొని స్త్రీశక్తి దివస్ కార్యక్ర మాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మారం సందీప్ మాట్లాడుతూ 1928 నవంబర్ 19న జన్మించిన లక్ష్మీబాయి అతిచిన్న ప్రాయంలోనే బ్రిటిష్ మూకల నుంచి ప్రజలను కాపాడుకునే దిశగా అలుపెరుగని పోరాటం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షుడు విగ్నేష్, నాయకులు అరవింద్, జస్వంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## డెవలప్మెంట్ చార్జీల పేరుతో దోచుకుంటున్న విద్యుత్ శాఖ

**- విద్యుత్ కార్యాలయం ఎదుట బిజెపి శ్రేణుల ధర్నా**

**సూర్య పెద్దపల్లి**

ఏసిడి చార్జీల పేరిట విద్యుత్ వినియోగదారులను విద్యుత్ శాకా దోచుకుం టున్నదని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం ఆరోపించారు. విద్యుత్ శాఖా తీరుకు నిరసనగా బుధవారం సూపరింటెం డెంట్ ఇంజనీర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ, పరిశ్రమలు, వాణిజ్య అవసరాలకు వాడే విద్యు త్ మీటర్లకు మాత్రమే ఏసిడి చార్జీలు ఉండేవని, ప్రస్తుతం 300యూ నిట్ల కంటే అధికంగా వినియోగించే గృహాలకు సైతం చార్జీలు వేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అదనపు చార్జీలు వసూలు చేయాల్సినప్పుడు 30రోజుల ముందే నోటీసు ఇవ్వాలని డిస్కింల ఆదేశాలు ఉన్నా పట్టించు కోవడం లేదని దుయ్యబట్టారు. కొత్త రేషన్ కార్డులు పొంది అర్హత కలిగిన లబ్ధిదారులు గృహజ్యోతి పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. విద్యు త్ కోతలు లేకుండా లోవోల్టేజీ సమస్య తలెత్తకుండా నాణ్యమైన విద్యుత్ ప్రజలకు, రైతులకు అందించాలని సదానందం కోరారు. ధర్నాలో బిజెపి సీనియర్ నాయకులు జంగ చక్రధరరెడ్డి, అక్కెపల్లి క్రాంతికుమార్, భూషణ వేణి శ్రీనివాస్ గౌడ్, మోర మనోహర్, శివంగారి సతీష్, ముస్త్యాల సంతోష్, కాసనగోట్టు విజయ్, పెండ్యాల కుమార్, బండ కరుణాకర్, కుక్క వంశీ, జెట్టి రాజు, బొంకూరి సాగర్, నూనేటి వెంకటేష్, మేరుగు రవీందర్, తిరుపతి, రేవల్లి సందీప్, సంపత్ చారి, నక్క శ్రీనివాస్, కలవేన స్వామి, కూడికల నితిన్, తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు పాటుపడాలి

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి స్వాగతం

**.సూర్య, వేములవాడ**

వేములవాడ నియోజకవర్గంలోని రుద్రంగి మండలం మానాల గ్రామంలోని బిఆర్ఎస్ నాయకులు, ముదిరాజ్ సంఘ సభ్యులు, మహిళలు, యువకులు మూకుమ్మడిగా బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డిలు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలు చూసి కాంగ్రెస్ పార్టీలో వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు నేటి నుంచి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులేనని ప్రకటించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంతో



రాష్ట్రంలో కొత్త శోభ వచ్చిందని, కేటీఆర్ అన్నట్లుగా ఉప ఎన్నిక రెండు సంవత్సరాల పరిపాలనకు రెఫరెండం అన్నారు.పోలైన ఓట్లలో 50 శాతం ఓట్లు కాంగ్రెస్ పార్టీకి వచ్చాయని, రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్నారని స్పష్టమైందన్నారు. బడుగు బలహీన వర్గాలకు అండగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, రాష్ట్రంలో శ్రీరామ్ సాగర్ జూరాల ఓఆర్ఆర్ ఎయిర్పోర్ట్ వంటి అనేక ప్రాజెక్టులు కాంగ్రెస్ పార్టీ నిర్మించిందన్నారు.గత 60 సంవత్సరాలలో సుమారు 20 మంది ముఖ్యమంత్రులు చేయలేని అప్పు కేసీఆర్ పది ఏండ్లలో చేశారని పేర్కొన్నారు. కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచారన్నారు.మానాల గ్రామంలో మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశాం అని,మక్కల కొనుగోల్లో పోడు భూములపై వెసులు బాటు కల్పించామని వ్యాఖ్యానించారు.రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, 200 యూనిట్లు ఉచిత విద్యుత్,ఆర్టీసీ బస్ మహిళకు ఉచిత ప్రయాణం,ఆరోగ్య శ్రీ 10 లక్షలు వంటి ఎన్నో పథకాలను అమలు చేస్తున్నామని వెల్లడించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి అని, సుమారు 60 వేల కోట్లు రైతులకు వివిధ రూపాలలో అందించడం జరిగిందన్నారు.ముదిరాజలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముదిరాజ్ బిడ్డ వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇచ్చారని గుర్తు చేశారు.ముదిరాజులకు ఉచిత చేప పిల్లల పంపిణీ చేస్తున్నామని, రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## రైతులకు బిల్లులు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలి

### - ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్- మార్కెట్ యార్డ్ సందర్శన

**సూర్య, మెట్‌పల్లి:-**



మొక్కజొన్న విక్రయించిన రైతులు ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన వేలిముద్ర ద్వారా బిల్లులు పొందలేక ఇబ్బందులు పడుతున్నారని. వారి ఇబ్బందులను త్వరగా పరిష్కరించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను ఆయన సందర్శించి. మక్కల కొనుగోలును, తూకం యంత్రాలు, పారిశుద్ధ్యం, గోదాముల స్థితిగతులను పరిశీలించారు. రైతులతో మాట్లాడి మార్కెట్ యార్డులో ఇబ్బందులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ధాన్యం విక్రయించడానికి మార్కెట్ యార్డ్ కు వస్తే అన్ని సౌకర్యాలు కల్పించాలని. కొనుగోలు కేంద్రాలలో సిబ్బంది, కొనుగోలు యంత్రాల కొరత లేకుండా చూసుకోవాలని, ధాన్యం విక్రయించిన వెంటనే డిజిటల్ ప్రక్రియ పూర్తి చేసి రైతులకు డబ్బులు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని. రైతులకు నష్టం కలిగించే విధానాలను పునః సమీక్షించుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ అధికారులు, నాయకులు, రైతులు ఉన్నారు.

## శ్రీ శివమార్కండేయ దేవాలయంలో స్పటిక లింగానికి అభిషేకం

**సూర్య, కోరుట్ల టౌన్**



శ్రీ శివమార్కండేయ కోటినవదుర్గ దేవాలయం కోరుట్ల ఆధ్వర్యంలో పరమేశ్వరునికి ప్రీతి ప్రధానమైన మాసశివరాత్రి సందర్భంగా స్పటిక లింగానికి భక్తులచే అభిషేకం ఆలయ అర్చకులు శ్రీధర్ శర్మ నిర్వహించారు.అనంతరం కార్తీకమాస సామూహిక సహస్త్ర దీపోత్సవం మహిళలు కుటుంబ సభ్యులతో కలిసి దీపాలను వెలిగించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జిల్లా ధనుంజయ్,పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘ అధ్యక్షులు గుంటుక ప్రసాద్,ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్,సహాయ కార్యదర్శి గోసికొండ కుమారస్వామి,ఆలయ కార్యవర్గ సభ్యులు అందె రాజేంద్రప్రసాద్,ఆడెపు నరేష్ కుమార్,కట్కం రవికుమార్,అందె సురేష్,రుద్ర సురేష్,యువత ఉపాధ్యక్షులు బండి సురేష్,సంఘ నాయకులు గడ్డం మధు,చెన్న విశ్వనాథం,ఎక్కలదేవి గంగాధర్,రుద్ర సుధాకర్,మాసం శంకర్,గోనె ఉమాపతి,అరిసెల్ల నరేష్ ,మచ్చ కవిత,భీమనాతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.అల్లే గణేష్ ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి భజన కార్యక్రమంలో ఎక్కలదేవి ఆనంద్,వేముల రవి,శ్రీనివాస్ రాజ్ (పులిస్వామి), జమున,శ్రీధర్,గంగాధర్,కైరంకొండ కిషన్,తుమ్మనపల్లి మహేష్ పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ ను సందర్శించిన ఎమ్మెల్యే సంజయ్

**సూర్య, కోరుట్ల రూరల్**



యార్డులో నిల్వ ఉన్న మొక్కజొన్న ధాన్యాన్ని పరిశీలించి అక్కడి పరిస్థితులు స్వయంగా పరిశీలించారు.. ఈ సందర్శనలో రైతులతో ఆయన మాట్లాడు తూ మార్కెట్ కొనుగోలు కేంద్రంలో కొనుగోలు ఎలా జరుగుతుందని రైతులకు రైతులకు ధాన్యాన్ని గిట్టుబాటు ధరలకే కొనుగోలు చేయాలని ఏమైనా సమస్యలు ఉన్నాయని రైతులను వివరంగా అడిగి తెలుసుకు న్నారు.మొక్కజొన్న పంటను విక్రయించి 20 రోజులకు పైగా అయినా చెల్లింపులు జరగకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఎమ్మెల్యే తో వాపోయారు. ప్రభుత్వం తాజాగా అమలు చేస్తున్న కొన్ని విధానాల కారణంగా చెల్లింపుల లో జాప్యం జరుగుతూ రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని రైతులు తెలిపారు.రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను దగ్గరగా గమనించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.వేలిముద్ర విధానం వల్ల రైతులు పడుతున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన సిబ్బంది, యంత్రాలు సమృద్ధిగా ఉండేలా చూడాలని,ధాన్యం కొలిచిన వెంటనే డిజిటల్ ఎంట్రీలు పూర్తి చేసి చెల్లింపుల ప్రక్రియ వేగవంతం చేయాలని,రైతులకు నష్టం కలిగించే విధానాలను వెంటనే పునఃసమీక్షించాలని అధికారులను ఆదేశించారు., మార్కెట్ యార్డులో పారిశుధ్యం, తూకం యంత్రాల పని తీరు, గోదాముల స్థితి గతులను పలు అంశాలను కూడా ఎమ్మెల్యే పరిశీలించారు.రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని విక్రయించేలా అన్ని విభాగాలూ సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.రైతుల సమస్యల పరిష్కారం కోసం తక్షణమే ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## ఐ.డి.ఓ.సి నిర్మాణ పనులు పరిశీలించిన కలెక్టర్

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం( నూతన కలెక్టరేట్ బిల్డింగ్) నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు.కార్యాలయం చుట్టూ చేపట్టిన మౌలిక సదుపాయాలను పర్యవేక్షించారు. వసతులు, సదుపాయాల కల్పనలో అధికారులకు పలు సలహాలు ఇచ్చారు. సూచనలు చేశారు. పనులు వేగవంతంగా, నాణ్యంగా చేయాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు ఉన్నారు.



## మైనారిటీల అభివృద్ధికి కృషి

### - మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



మైనార్టీల అభివృద్ధికి మైనార్టీ కమిషన్ ద్వారా అన్నిరకాల మద్దతుంటుందని మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ తెలిపారు. బుధవారం ఆయన జిల్లాలో పర్యటించగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మైనార్టీ కమిషన్ చైర్మన్ మైనార్టీ రెసిడెన్సియల్ స్కూల్ లకు కావాల్సిన అన్నిరకాల మౌళిక వసతుల కల్పన పైన మైనార్టీ స్కూల్లలో విద్యా, ప్రీ పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ లు, ఓవర్సీస్ పథకం, మైనార్టీ రెసిడెన్సియల్స్ స్కూల్లలో అందించే విద్యా, ఆహారం ఇతర వసతులపై, మైనార్టీ లకు సంబందించిన ఉపాధి అంశాలు, వివిధ పథకాల పారదర్శక అమలు పై వివరంగా చర్చించడం జరిగింది.మైనార్టీల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నా సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలపైన, సమీక్షించడం జరిగింది.అర్హులైన మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్ లు అందిస్తామని చైర్మన్ తెలిపారు. మసీదులు, గ్రేవీ యార్డ్ ల పరిరక్షణ కోసం అన్ని రకాల మౌళిక వసతులు వెంటనే కల్పించాలని మౌజన్, ఇమామ్ ల జీతాలు సరైన సమయంలో అందేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.మైనార్టీ ల సంక్షేమ అభివృద్ధి కోసం జగిత్యాల జిల్లాలో తీసుకుంటున్న చర్యలపై జిల్లా కలెక్టర్ ను ప్రత్యేకంగా ప్రశంసించి, జిల్లా యంత్రాంగం ను అభినందించడం జరిగింది.
ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ లు, జిల్లా అడిషనల్ ఎస్పీ, జిల్లా మైనార్టీ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఐక్యత కోసం ప్రాణ త్యాగం చేసిన ధీరవనిత ఇందిరా గాంధీ..

### - మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్

**సూర్య, మెట్‌పల్లి:-**



దేశ ఐక్యత కోసం తన ప్రాణాలను సైతం త్రుణప్రాయంగా భావించి దుష్ట శక్తులపై పోరాడిన ధీరవనిత శ్రీమతి ఇందిరా గాంధీ అని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అన్నారు. ఇందిరా గాంధీ జయంతి పురస్కరించుకొని పట్టణంలోని టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాషా,తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ సేల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి, మామిడి రాజశేఖర్ రెడ్డి, ఇప్పపెల్లి గణేష్,గోపిడి నరేష్,మొగిలి రాజేందర్,చిలువేరి గంగాధర్,కోరే రాజ్ కుమార్,శ్రీలోక్, సమీర్ సర్కార్ తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి సాహసం స్ఫూర్తిదాయకం

**సూర్య, జగిత్యాల అర్బన్**



వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి సాహసం స్ఫూర్తిదాయకం అని భారత్ సురక్ష సమితి నాయకులు అన్నారు. బుధవారం వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి సందర్భంగా భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తా వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ భారతదేశాన్ని ఆక్రమించిన శత్రువులను గడగడలాడించిన వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి సాహసం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని,ఆమె జీవితం నుంచి మనం ఎన్నో విషయాలు నేర్చుకోవాల్సి ఉందని తెలిపారు. శత్రువెంత బలవంతుడైనా మొక్కవోని ధైర్యంతో స్వాభిమానం కోసం అంతిమశ్వాస వరకు పోరాడటం ఆమె ఈ సమాజానికిచ్చిన సందేశంగా తెలిపారు. మహిళలు రణరంగంలో విజృంభిస్తే అపరకాళీ అవతారమే అని నిరూపించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాదం, కార్యదర్శి సింగం గంగాధర్ ఉపాధ్యక్షులు వేముల పోచమల్లు సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్ కిసాన్ సంగ్ జిల్లా అధ్యక్షులు గంద్ర ప్రసాద్ రావు, కొత్తకొండ బాలన్న, మాజీ కౌన్సిలర్ బందారి మల్లికార్జున్, ఎడమల వెంకట్ రెడ్డి, నరేందుల శ్రీనివాస్, బాశెట్టి ప్రభాకర్, బొందుకూరి శ్రీనివాస్, గాదాసు భూమన్న, సిరిపురం గంగారాం, కె ఆర్ కృష్ణ, రాయికల్ రామచంద్రం, మారిశెట్టి సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య పథకం నిర్వీర్యం!

**-చేప పిల్లల పంపిణీలో అవకతవకలు! - నాణ్యత, పరిణామంలో తేడాలు**
**- మత్స్య శాఖ అధికారుల తీరుపై అనుమానాలు! - నిర్వహణ వ్యవస్థలో కనిపించని స్పష్టత**
**- బినామీగా ఉన్న వ్యక్తి కాంట్రాక్ట్ నిర్వహణ?- మత్స్య శాఖ అధికారులతో కుమ్మక్కై తతంగం!**
**-టెండర్ దారులకు ఆసరా.. నాసిరకంగా చేపలు - మత్స్యకారులకు అన్యాయం**

**సూర్య, వేములవాడ:**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మత్స్య పథకం నిర్వీర్యం అవుతుందని మత్స్యకార సంఘాలు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.. చేప పిల్లల పంపిణీ పేరుతో మత్స్యకారులకు ఇవ్వాల్సిన వేలాది చేప పిల్లలు సరైన విధంగా చేరడం లేదని వాపోతున్నారు. ప్రభుత్వ నిధులతో చేప పిల్లల పంపిణీ ప్రక్రియను చేపట్టినా, వ్యవస్థలో ఉన్న లోపాలు, అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ పేరుపై అనుమానాలు తావునిస్తున్నాయని అసహనం వ్యక్తం చేస్తున్నారు. కానీ అధికారులు మాత్రం పంపిణీ జరిగిపోయింది, రికార్డుల్లో సక్రమంగానే ఉందంటూ చేతులు దులుపుకుంటున్నారని, చేప పిల్లలను జలాశయాల్లో వదిలే సమయంలో మత్స్య శాఖ అధికారులు పరిశీలించే బాధ్యతను పూర్తిగా వదిలేశారని పలువురు మండిపడుతున్నారు. ఈ మొత్తం వ్యవహారంలో అసలు కాంట్రాక్టర్ ఎవరు? చేప పిల్లల సరఫరా చేసిందెవరు? టెండర్ ఎవరికి ఇచ్చారు? పంపిణీ జరిగినట్లు చూపిన రికార్డులు నిజమా? – అనే ప్రశ్నలకు ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత లేదంటున్నారు. ఈ అవకతవకలపై విచారణ జరిపి, అసలు నిజాలు వెలుగులోకి రావాలని డిమాండ్ చేస్తున్నారు. 100 శాతం రాయితీ చేప పిల్లల పంపిణీ లో మరొక వ్యక్తి మధ్యవర్తిగా వ్యవహరిస్తూ తనదే కాంటాక్ట్ అని చెప్పుకుంటున్నాడని, అసలు చేప పిల్లల పంపిణీకి కాంట్రాక్టర్ ఉన్నట్టా..లేనట్టా అనే సందేహాలు తలెత్తుతున్నాయని అభిప్రాయపడు తున్నారు.తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన 100 శాతం రాయితీగా ఉచిత చేపల పిల్లల పంపిణీ ప్రారంభించగా, ఇటీవల కాలంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మలక్ పేట రిజర్వాయర్ లో



వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేప పిల్లల పంపిణీ ప్రారంభించగ, వారు మాట్లాడుతూ మత్స్యకారులకి లబ్ది జరిగేలా వాళ్లకు రావాల్సిన సైజులో చేప పిల్లలు పంపిణీ చేయాలని మత్స్యశాఖ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. కానీ అధికారుల నిర్లక్ష్యం తో కనీసం పట్టించుకునే దాకలల్లేవ న్నారు. చెరువులు కుంటల్లో పోయాల్సిన చేప పిల్లలు సరిగా అందజేయడమే లేదని, కనీసం వాటి నాణ్యత, పరిమాణం చూడకుండానే చేప పిల్లలు విడుదల చేస్తున్నారని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

**నాణ్యత, పరిమాణంలో తేడా !**
80 – 100 ఎంఎం చేప పిల్లలు సప్లై చేయాల్సి ఉన్నది అంటే దాదాపు చేప పిల్ల సైజు నాలుగు ఇంచులు ఉండాలి. కనీసం రెండించులు కూడా లేని చేప పిల్లలను సప్లై చేస్తున్నారని, 80 – 100ఎంఎం అంటే చేప పిల్ల ఎన్ని ఇంచులు ఉంటుందో తెలియని పరిస్థితి అంటున్నారు.

**టెండర్ దారులకు ఆసరా..**
దీనిని ఆసరా చేసుకొని టెండర్ దారులు నాసిరకంగా చేప పిల్లలను సప్లై చేస్తున్నారని, టెండరు నిర్వాహకులకు జిల్లా మత్స్యశాఖ అధికారులు, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు, సభ్యులు ఏకదాటిగా వారు టెండర్ దారులకు సహకరించడం వల్లే టెండర్ దారుడు చేప పిల్లలు సప్లై కోసం లారీలలో చేప పిల్లలు తీసుకు వచ్చినప్పుడు ఆ పిల్లల యొక్క నాణ్యతా ప్రమాణాలను ఆ చేప పిల్లల యొక్క సైజును తనిఖీ చేయాల్సిన బాధ్యతను మరిచారాని మత్స్యకారుల నుండి వాదనలు వినిపిస్తున్నాయి.

**మత్స్యశాఖ అధికారుల పట్టింపు కరువు**
చేపల పంపిణీ సక్రమంగా జరిగేలా జిల్లా మత్స్యశాఖ అధికారి పైన ఉంటుంది. కానీ కనీసం ఆ అధికారులు వీటిని పట్టించుకోకుండా దాదాపుగా నాలుగు ఇంచుల సైజు చేప పిల్లల సప్లై చేయాల్సిన చోట పట్టమని రెండించలేని చేప పిల్లలను కూడా సప్లై చేయడానికియ అనుమతిస్తున్నారని, ఇది పూర్తిగా మత్స్య శాఖ అధికారుల లోపంగా వారి నుండి విమర్శలు వస్తున్నాయి.

**మధ్యవర్తికి, మత్స్య శాఖ అధికారులకు సంబంధాలు**
ఇక్కడ బినామీగా మారిన మధ్యవర్తి ఆధ్వర్యం లో రాజన్న సిరిసిల్ల జిల్లాలో చేప పిల్లల విడుదల చేసే కార్యక్రమం నిర్వహిస్తున్నారని, ఆయ మధ్యవర్తికి మత్స్య శాఖ అధికారులకు మధ్య అసలు సంబంధం ఏమిటని మత్స్యకారులు మండిపడుతున్నారు. అధికారులు, చైర్మన్ లకు అనుకూలంగా ఉన్న మత్స్యకారులతో సంతకాలు తీసుకొని టెండర్ వాళ్లకు న్యాయం చేస్తూ అన్యాయం చేస్తున్నారని మత్స్యకారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం, ఉన్నత అధికారులు దృష్టి సారించి, మత్స్య పథకం సాఫీగా జరగాలని కోరుతున్నారు.

## AISMUN2025 భవిష్యత్ నాయకుల ప్రతిభకు వేదిక

**సూర్య, కరీంనగర్**



అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ నిర్వహించిన అద్విత AISMUN 2025 విజయవంతంగా ముగిసింది. ఆరంభ కార్యక్రమం గౌరవనీయ అతిథుల సమక్షంలో జరగడంతో విద్యార్థుల్లో విశేష ఉత్సాహం నెలకొంది. రెండు రోజులపాటు జరిగిన చర్చలు, వాదోపవాదాలు విద్యార్థుల గ్లోబల్ దృష్టి, నాయకత్వ నైపుణ్యాలను ప్రతిబింబించాయి.వివిధ కమిటీల్లో పాల్గొన్న ప్రతినిధుల ప్రదర్శన ప్రశంసనీయం. ముగింపు కార్యక్రమంలో చైర్మన్ కొమురయ్య సౌగాని ధ్రువపత్రాలు అందజేయగా, డైరెక్టర్ అనుదీప్ సౌగాని ప్రతినిధుల ప్రతిభను, నిర్వహణ బృందం కృషిని అభినందించారు. ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ విద్యార్థుల ఆత్మవిశ్వాసం, చురుకుదనాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్లోబల్ పర్స్పెక్టివ్ విభాగం, ఉపాధ్యాయులు, సిబ్బందికి స్కూల్ హృదయపూర్వక శుభాభినందనలు తెలియజేస్తోంది.AISMUN 2025 భవిష్యత్ నాయకుల ప్రతిభకు వేదికగా నిలిచింది.

## ఎస్.జి.ఎఫ్ రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు పారమిత విద్యార్థిని ఎంపిక

**సూర్య, కరీంనగర్**



పారమిత ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న కె. విశిష్ట ఎస్.జి.ఎఫ్ రాష్ట్రస్థాయి అండర్-17 నెట్‌బాల్ చాంపియన్‌షిప్‌కు ఎంపికైంది. ఇటీవల చొప్పదండి మండలంలో నిర్వహించిన జిల్లా స్థాయి నెట్‌బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన ఆమె, ఈ నెల 21-23 తేదీల్లో నల్గొండ జిల్లా అనుముల మండలంలో జరగనున్న 69వ రాష్ట్ర స్థాయి ఎస్.జి.ఎఫ్ అండర్-17 నెట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో పాల్గొననుంది.ఈ సందర్భంగా ఆ విద్యార్థిని విశిష్టను పాఠశాల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోద రావు, వి.యు.ఎం. ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత ప్రసాద్, సమన్వయకర్త శ్రీనాథ్, నెట్‌బాల్ PET పి. తిరుపతి అభినందించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**సూర్య, కరీంనగర్**



చింతకుంటలోని శాంతినగర్ లో బుధవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మాజీ వైస్ ఎంపీపీ భూక్యా తిరుపతి నాయక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా తిరుపతినాయక్ మాట్లాడుతూ అనారోగ్యానికి గురై ప్రైవేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకుని అప్పుల పాలై ఇబ్బంది పడుతున్న వారిని ప్రభుత్వ పరంగా కొంత ఆర్థిక సహాయాన్ని అందించడానికి ముఖ్యమంత్రి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నిధులు మంజూరు చేస్తున్నారని...ఆపదలో ఉన్నవారికి ఈ పథకం ఉపయోగపడుతుందని అన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు జోనల్ స్థాయి క్రికెట్ పోటీల్లో అవకాశం

**సూర్య, కరీంనగర్**



స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల విద్యార్థులు అనిక్ అశ్వత్ (9వ తరగతి), ఆర్. ఈశ్వ అనుకరన్ (6వ తరగతి) SGF మండల స్థాయి క్రికెట్ పోటీల్లో అండర్-17, అండర్-14 విభాగాల్లో అత్యుత్తమ ప్రదర్శన చేసి జోనల్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి విద్యార్థులను అభినందిస్తూ, క్రీడలు విద్యార్థుల్లో జోష్, శారీరక-మానసిక వికాసానికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు.రాబోయే జోనల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచి జిల్లా స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ సేవలు మరువలేనివి

**సూర్య, గంగాధర**



కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు పురమల్ల మనోహర్‌భారత దేశానికి ఇందిరాగాంధీ చేసిన సేవలు మరు వలేనివని గంగాధర మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పురు మాళ్ళ మనోహర్ అన్నారు. స్వర్గీయ మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా గంగాధర లోని ప్రజా కార్యాలయం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అంతేకాకుండా ఉక్కు మనిషిగా పిలిచేవారన్నారు.రాబోవు రోజుల్లో ఇందిరమ్మ ఆశయాలను ముందుకు తీసుకుపోతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమలరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దుబ్బాసి బుచ్చన్న,మాజీ జెడ్పీటీసీ గునుకొండ బాబు, మాజీ ఎంపీపీలు పడితపల్లి కిషన్, రాజగోపాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రోమాల రమేష్, మాజీ ఎంపిటిసి నరేష్, మాజీ సర్పంచ్ రేండ్ల రాజి రెడ్డి,కార్యదర్శి ఏమిరెడ్డి నాగేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు , మంత్రి మహేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పడాల రాజన్న,బూరుగు గంగన్న, అజయ్ రావు, మహేష్ , జితేందర్ ,వినోద్ ,లక్ష్మణ్,వంగల శ్రీనివాస్, ఆనంద్, అశోక్, రాజు ,హరీష్ కనకట్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ధైర్యానికి మరో రూపం ఇందిరా గాంధీ

**- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**
**-ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు**

**సూర్య, కరీంనగర్**



మాజీ ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డిసిసి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, పిసిసి కార్యదర్శి డా. అంజన్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అవకాశపు భాస్కర్ రెడ్డి పూలమాలలు అర్పించి నివాళులర్పించారు. అనంతరం ఇందిరా చౌక్ వద్ద జరిగిన కార్యక్రమంలో నేతలు కలిసి విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ "ధైర్యానికి మరో రూపం ఇందిరా గాంధీ" అని పేర్కొన్నారు. ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ "ప్రతి పేదకు సమానత్వం, అవకాశాలు అందాలనే ఆమె తపన ఇప్పటికీ దేశానికి దారిదీపం" అన్నారు. కార్యక్రమంలో బానోతు శ్రావణ్ నాయక్, చర్ల పద్మ, అహ్మద్ అలీ, కుర్ర పోచయ్య, మడుపు మోహన్, కంకణాల అనిల్ కుమార్, వంగల విద్యాసాగర్, అబ్దుల్ రెహమాన్, ముస్తాక్ హైమద్, పొన్నం మధు, సలీముద్దీన్, నాగుల సతీష్, సుంకరి గణపతి, మూల జయపాల్, మహ్మద్ ఆమెర్, మహేష్, మహమ్మద్ చాంద్, షబానా మహమ్మద్, మెరాజ్, నెల్లి నరేష్, కొలగాని అనిల్, జొన్నల రమేష్, రాచర్ల పద్మ, గడ్డం శ్రీరాములు, వసీం, అజ్మత్ హుస్సేన్, జూపాక సుదర్శన్, శంకర్, గంగుల దిలీప్, పుష్ప, తోట అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు కాంగ్రెస్ మోసాలు ప్రచారం

## - కేంద్ర నిధుల కోసమే పంచాయతీ ఎన్నికలు - హిందుత్వమే నా శ్వాస

## - కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**సూర్య, హుజురాబాద్**

అధికారం కోసం అమలు కానీ వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాలుగా ప్రజలకు చేస్తున్న మోసాలను బిజెపి కార్యకర్తలు గడపగడపకు వెళ్లి ప్రచారం చేయాలని కేంద్ర మంత్రి, బిజెపి జాతీయ నాయకులు బండి సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్ లో కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గంలోని బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు 6 గ్యారంటీలు, 420 వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని, వచ్చి 24 నెలలైనా ఒక్క వాగ్దానము అమలుపరచక ప్రజలను వంచించిందని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పోకడల వల్ల ప్రజలు పూర్తిగా విసిగిపోయారని అన్నారు. అన్ని రంగాల్లో కాంగ్రెస్ పార్టీ విఫలం చెందిందని, పింఛన్ల పెంపు కానీ, రైతుబంధు పంపిణీలో కానీ, మహిళలకు రూ. 2500 ఇవ్వడంలో గాని, ఉద్యోగాల కల్పనలో గాని పూర్తిగా విఫలం చెందిందని అన్నారు. కాంగ్రెస్ 2 ఏళ్ల వైఫల్యాలపై కాషాయ సమరభేరీకి శ్రీకారం చుట్టిందని అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఈనెల 26న ప్రజలతో 'సంతకాల సేకరణ'కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ రూపొందించిన కరపత్రాన్ని ప్రజలకు పంపిణీ చేయాలన్నారు. రెండు సంవత్సరాలుగా రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ విధానాలతో పరిపాలన అస్తవ్యస్తంగా మారిందని అన్నారు. ఎన్నికల ముందు బిసి డిక్లరేషన్ యూత్ డిక్లరేషన్ రైతు డిక్లరేషన్ ల పేరుతో హంగామా చేసిన కాంగ్రెస్



పార్టీ నేడు ఆ మాటే మరిచిందన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి తిరిగి పాత పద్ధతిలోనే ఎన్నికలకు సిద్ధమైందని అన్నారు. గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరపకపోతే కేంద్ర నిధులు రావని, కేవలం కేంద్ర నిధుల కోసమే పంచాయతీ ఎన్నికలు పెడుతుందన్న విషయం బిజెపి నాయకులు ప్రజలకు వివరించాలన్నారు.

### - హిందుత్వం నా శ్వాస...

ఎవరేమనుకున్నా హిందుత్వం మాట్లాడుతూనే ఉంటానని, నా నోటి నుండి హిందుత్వం ఆగి పోయిందంటే అదేరోజు నా శ్వాస ఆగిపోయి నట్లేనని ఆయన స్పష్టం చేశారు. హిందుత్వ నినాదాన్ని గడప గడపకూ తీసుకెళ్లి తెలంగాణలో రామరాజ్యాన్ని తీసుకొచ్చి తీరుతామని స్పష్టం చేశారు. "పహల్గాంలో అవయవాలు చూసి హిందువులను కాల్చి చంపారని, హైదరాబాద్ లో ముత్యాలమ్మ, పెద్దమ్మ ఆలయాలను కూల్చివేశారని, గో రక్షకులపై ముస్లింలు కాల్పులు జరిపారని అన్నారు. నిజామాబాద్ లో ముస్లిం వ్యక్తి కానిస్టేబుల్ ను చంపారని, డిసిపి చైతన్యపై దాడి చేసింది ముస్లిం అని, మరి అట్లాంట ప్పుడు హిందుత్వం మాట్లాడకుండా ఎందుకు ఉండాలి...? అని ఆయన అన్నారు. తెలంగాణలో గత ఎన్నికల ముందు వరకు అధికారంలోకి దాదాపు వచ్చేసినంత వాతావరణ ఏర్పడిందంటే దానికి కారణం హిందుత్వమే అని, జీహెచ్ఎంసిలో 4 కార్పొరే టర్ల స్థానాల నుండి 48 స్థానాలను గెలిచామంటే దానికి కారణమూ హిందుత్వమే అని, కరీంనగర్ లో నేను ఎంపిగా గెలిచానంటే హిందుత్వమే కారణమని... గల్లా ఎగరేసుకుని చెబుతా"అని తెలిపారు. నరేంద్రమోదీ ప్రభుత్వం హిందూ, ముస్లిం, క్రిస్టియన్ అనే తేడా లేకుండా అందరికి అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందిస్తున్నారని, అయినప్పటికి ఎన్నికలొస్తే మసీదుల్లో ఇమామ్, మౌలానాలంతా ముస్లింలందరితో ప్రతిజ్ఞ తీసుకుని బిజెపికి వ్యతిరేకంగా ఎందుకు ఓటు వేయిస్తున్నారో ఆత్మ విమర్శ చేసుకోవాలని కోరారు. హుజురాబాద్, హుస్నాబాద్, జమ్మి కుంట, సిరిసిల్ల పట్టణాలలోని ప్రభుత్వ ఆసుపత్రులకు సిఎస్ఆర్ నిధుల నుండి వైద్య పరికరాలు అందించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు నిధులు ఇవ్వడం లేదని, కాంగ్రెస్ గెలిస్తే కూడా ఇవ్వదని అన్నారు. ఏం సాధించారని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైసింగ్ ఫెస్టివల్ ఆయన ఎద్దేవా చేశారు. కరీం నగర్ పార్లమెంటు పరిధిలోని అన్ని గ్రామపంచా యతీలో బిజెపి నాయకులు పోటీ చేసి విజయం సాధించాల న్నారు. నా గెలుపుకు కృషి చేసిన వారందరి గెలుపు కోసం నేను కృషి చేస్తానని, మీరు నిశ్చింతగా ఉండాలన్నారు. ఈ కార్యక్ర మంలో బిజెపి రాష్ట్ర సంఘటనా మంత్రి చంద్రశేఖర తివారీ, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా ఇంచార్జి గంగిడి మనోహర్ రెడ్డి, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, రెడ్డ బోయిన గోపి, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, మాజీ మేయర్ సునీల్ రావు పాల్గొన్నారు.

# పకడ్బందీగా వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం అమలు

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తల్లిదండ్రులు వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని, తద్వారా వయోవృద్ధులకు న్యాయం అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం నిర్వహించారు.( అక్టోబర్ 1న ఎన్నికల షెడ్యూల్ కారణంగా ప్రస్తుతం నిర్వహించారు) ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ వయోవృద్ధుల కోసం ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వృద్ధుల సామాజిక భద్రతకు సంబంధించిన ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. తల్లిదండ్రులు వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం ద్వారా వయోవృద్ధుల నుండి వచ్చిన ఫిర్యాదులను వెను వెంటనే పరిష్కరించాలని అన్నారు.అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది వయోవృద్ధుల సమస్యలకు సంబంధించి 200 కు పైగా ఫిర్యాదులను పరిష్కరించామని తెలిపారు. వారి సామాజిక భద్రతకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ



సందర్భంగా వయోవృద్ధుల సంక్షేమం కోసం కృషి చేసిన పలువురిని జిల్లా కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, వయోవృద్ధుల సంక్షేమ సంఘం నాయకులు పెండ్యాల కేశవరెడ్డి, మోసం అంజయ్య, అడ్వకేట్ ఎర్రం రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

మాజీ ప్రధాని, భారతరత్న, స్వర్గీయ ఇందిరా గాంధీ 108 వ జయంతి సందర్భంగా బుధ వారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఇందిరానగర్ లోని ఇందిరా గాంధీ విగ్రహానికి, పార్టీ కార్యాలయంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు, పండ్లు పంచిపెట్టారు.అనంతరం ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవల గురించి వారు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మేకల తిరుపతి, పట్టణ మహిళా అధ్యక్షురాలు యేముల పుష్పలత, జిల్లా అధికార ప్రతినిధి సొల్లు బాబు, బ్లాక్ అధ్యక్షు రాలు ఆలేటి సుశీల, మండల అధ్యక్షురాలు పుల్ల రాధ, మైనార్టీ నాయకులు ఎండి. అప్సర్, నాయకులు పంజాల రామ్ శంకర్ గౌడ్, నర్సింగ్, కిరణ్ రెడ్డి, సునీత, కరీమ రియాజ్, మధుకర్, రిబ్కా, విల్సన్, రఘుపతి, తిరుమల, రాధ, కల్పన తదితరులు పాల్గొన్నారు.



# రైల్వే లైన్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## - క్యాబినెట్ సెక్రటరీ సెంట్రల్ సెక్రటేరియట్ ఆదేశాలు

## - వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

## - హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



కొత్తపల్లి - మనోహరాబాద్ రైల్వే లైన్ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డి నేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ ఆదేశించారు.కొత్తపల్లి - మనోహరాబాద్ రైల్వే లైన్ పనులు, భూ సేకరణ, రైల్వే లైన్ పనులు, ఇతర అంశాలపై క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి బుధవారం హాజర య్యారు. కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్ జిల్లాలో 40 కిలోమీటర్ల మేర ఉందని వివరించారు. కొత్తపల్లి - మనోహరాబాద్ రైల్వే లైన్ నిర్మాణంలో భాగంగా భూసేకరణ, అటవీ శాఖ అనుమతి ఇతర పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేస్తామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్సులో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, ఇండస్ట్రీస్ జీఎం హనుమంతు, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి

## - మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఇందిరా గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆద్వర్యంలో ఇందిరా గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఓల్డ్ బస్టాండ్ వరకు కాంగ్రెస్ జెండాలు పట్టుకొని, నినాదాలు చేస్తూ ర్యాలీగా తరలి వెళ్లారు.ఇందిరా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. తన ఇంటినీ ఇందిరా భవన్ గా మార్చి, ఇందిరా గాంధీ ఆశయ సాధన కోసం జీవన్ రెడ్డి నాలుగు దశాబ్దాలుగా కృషి చేస్తున్నారని నాయకులు అన్నారు. ఆహార కొరత ను తీర్చేందుకు హరిత విప్లవం తీసుకొచ్చిన ఘనత ఇందిరా గాంధీ కి దక్కిందన్నారు. నిరుపేదల ముంగిటకు బ్యాంకు సేవలను తీసుకువచ్చేందుకు బ్యాంకులను జాతీయం చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే ప్రతి కార్యక్రమానికి ఇందిరా గాంధీ పథకాలు ఆదర్శం. గత ప్రభుత్వం పాలనలో గృహ నిర్మాణ కార్యక్రమం కనుమరుగు అయింది. కాంగ్రెస్ పాలనలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తూ, నిరుపేదలకు అండగా నిలుస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత రవాణా సౌకర్యం ఉచిత గృహ విద్యుత్ అందించి అండగా నిలిచింది. ఇందిరా గాంధీ ఆశయ సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలి అని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు.

# రివర్ ఫ్రంట్ లో అవినీతి,అక్రమాలపై విజిలెన్స్ విచారణ చేపట్టాలి

## - సీఎంని కలిసిన సిపిఐ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ నగరంలోని మానేరు రివర్ ఫ్రంట్ లో అవినీతి,అక్రమాలపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని, జిల్లాలోని ఇతర సమస్యలపై సిపిఐ సీనియర్ జాతీయ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి బుధవారం హైదరాబాద్ లో సీఎం ఎనుముల రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. కరీంనగర్ నగరంలో మానేరు రివర్ ఫ్రంట్ అభివృద్ధి పనుల పేరుతో గత ప్రభుత్వం రివర్ ఫ్రంట్ నిర్మాణం కోసం 500 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని అందులో టూరిజం శాఖ 100 కోట్లు అలాగే నీటిపారుదల శాఖ 100 కోట్ల రూపాయల నిధులు విడుదల చేసిందని, గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మానేరు రివర్ ఫ్రంట్ పనుల నిర్మాణాన్ని చేపట్టి,ఆ నిర్మాణ పనులను పూర్తి చేయుటకు టిఆర్ఎస్ నాయకుల అనుచరులకు అప్పగించి పూర్తి చేయకపోవడం వల్ల రివర్ ఫ్రంట్ లో చేసిన పనులు నాణ్యత ప్రమాణాలు లోపించాయని ఆ పనులు పూర్తిగా దారులకు కొంత బిల్లులు చెల్లించినప్పటికీ నిర్మాణ పనుల్లో అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయనే విషయాన్ని సీఎం దృష్టికి వెళ్లినట్లు వెంకటరెడ్డి తెలిపారు.సీఎం సానుకూలంగా స్పందించారని, అలాగే జిల్లాలోని సమస్యలపై కూడా వివరించడం జరిగిందని చాడ వెంకటరెడ్డి తెలిపారు.

# రైతు సమస్యలతో రాజకీయం చేస్తున్న బీఆర్ఎస్

**- రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు - రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**- కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు**

**సూర్య గంగాధర**

రాజకీయ లబ్ధి కోసం బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపై పనిగట్టుకొని అబద్ధపు ఆరోపణలు చేస్తున్నారని కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమలరావు పేర్కొన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న కొనుగోలు కేంద్రంలో రైతులు ఇబ్బంది పడకుండా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని తెలిపారు. కేంద్రాల్లో ఉన్న చిన్న చిన్న సమస్యలను బిఆర్ఎస్ నాయకులు భూతద్దంలో పెట్టి చూపించు రైతులను ఆందోళనకు గురి చేస్తున్నారని దుయ్యబెట్టారు. నాటి పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రైతులు అరిగోసపడిన పట్టించుకున్న నాధుడే లేదని, క్వింటాలకు ఆరు కిలోల వరకు కట్ చేసి రైతులను ఇబ్బందులకు గురిచేసిన విషయాన్ని మర్చిపోలేదని గుర్తు చేశారు. కేంద్రాల్లో ఉన్న చిన్న



చిన్న సమస్యలను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారని తెలిపారు. 20 ఏళ్లుగా పరిహారం కోసం ఎదురుచూస్తున్న నారాయణపూర్ నిర్వాసితుల ఎదురుచూపుకు తెరదించుతూ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రూ.23.50 కోట్లు మంజూరు చేయించారని తెలిపారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నారాయణపూర్ నిర్వాసితులను పట్టించుకోలేదని గుర్తు చేశారు. నారాయణపూర్ రిజర్వాయర్ పై పూర్తి అవగాహన ఉన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిహారం మంజూరు చేశారని గుర్తు చేశారు. అబద్దాలతో కాలం గడుపుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇప్పటికైనా కళ్ళు తెరిచి, అభివృద్ధికి సహకరించాలని సూచించారు. ఇక్కడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పురుమల్ల మనోహర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దుబ్బాసి బుచ్చన్న,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్,మాజీ జెడ్పిటిసి గునుకొండ బాబు ,మాజీ ఎంపిపి రాజగోపాల్ రెడ్డి,పడితపల్లి కిషన్, మాజీ వైస్ ఎంపిపి కర్ర బాపురెడ్డి కాంగ్రెస్ నాయకులు సాగి అజయ్ రావు,బూరుగు గంగన్న,రేండ్ల రాజిరెడ్డి,రోమాల రమేష్,వంగల శ్రీనివాస్,ముద్దం నగేష్, కనకట్ల తిరుపతి, దోమకొండ మహేష్,జితేందర్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**- ఐసిడిఎస్.సిడిపిఓ.మణెమ్మ.**

**సూర్య మెట్‌పల్లి:-**




విద్యార్థులు (బాల బాలికలు) మత్తు పదార్థాలకు సెల్ ఫోన్ వ్యసనానికి దూరంగా ఉండాలని. తల్లిదండ్రులు బాల్య వివాహాలు చేయవద్దని ఐసిడిఎస్ సిడిపిఓ మణెమ్మ అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహ నిరోధక చట్టం 2006, ఫోక్సో చట్టం 2012, మత్తు పదార్థాలపై విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు మత్తు పదార్థాలు, గాంజా, డ్రగ్స్, బీడీ, సిగరెట్, మద్యానికి దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు 18 సంవత్సరాలు నిండని బాలికలకు, 21 సంవత్సరాలు నిండని బాలలకు బాల్యవివాహాలు చేయవద్దని ఇలా చేస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని తెలిపారు. బాల్యవివాహాలు చేయడం ద్వారా భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని అన్నారు. బాల బాలికలు, పిల్లల సంరక్షణ కొరకు 24 గంటలు పనిచేసే ఉచిత చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098 ఉన్నదని డయల్ 100 సౌకర్యాన్ని కూడా సద్వినియోగ పరచుకోవాలని తెలిపారు. బాల్యవివాహాలు నివారించేందుకు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ ప్రతిభ, పాఠశాల హెడ్ మాస్టర్ కనకతార, అంగన్వాడి టీచర్లు నాజిమ, మదస్తు పద్మ, శ్రీదేవి, విజయ లక్ష్మీ, చైత్ర, ఏఎన్ఎమ్, పలువురు పాల్గొన్నారు.

## బాలికలలో ఆత్మస్థైర్యం పెంపొందేల క్రీడలు.

**- ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్.**

**సూర్య జగిత్యాల**

బాలికల్లో చదువుతోపాటు క్రీడల ద్వారా ఆత్మస్థైర్యం పెంపొందించడానికి గాను చేపట్టిన అస్మిత ఖేలో ఇండియా క్రీడలను బాలికలు సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం యువజన సర్వీసులు క్రీడామంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఖేలో ఇండియా అస్మిత కిక్ బాక్సింగ్ లీగ్ 2025–26 కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని విరుపాక్షి గార్డెన్స్‌లో బుధవారం నిర్వహించిన అండర్ 14 బాలబాలికలకు కిక్ బాక్సింగ్ రాష్ట్ర స్థాయి పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తో పాటు జగిత్యాల జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ చైర్మన్ మంచాల కృష్ణ, నిత్య సాయి ట్రస్ట్ చైర్మన్ డా రఘు, కిక్ బాక్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి మహిపాల్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, రోటరీ క్లబ్ అధ్యక్షులు ఏ వి ఎల్ ఎన్ చారి, వివిధ జిల్లాలో నుండి వచ్చిన కోచ్ లు, రెఫరీ లు, సుమారు 300 మంది బాలబాలికలు పాల్గొన్నారు.




## ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయం.

**- జగిత్యాలలో మాజీ ప్రధాని జయంతి. సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్.**

**సూర్య జగిత్యాల**



దేశ సమగ్రత కోసం,పేదరిక నిర్మూలన కోసం పాటుపడిన ఉక్కుమహిళ, మాజీ ప్రధానమంత్రి, భారతరత్న ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ క్యాంప్ కార్యాలయంలో ఇందిరా గాంధీ చిత్ర పటానికి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ సంఘటితనికి ఇందిరా గాంధీ విశేష కృషి చేశారన్నారు.

## చదువు సంస్కారం వల్లే జీవితంలో ఎదుగుతారు.

**- రాష్ట్ర ఉద్యోగ ఉపాధి కల్పన ప్రాంతీయ అధికారి బెజ్జారపు రవీందర్**

**సూర్య, రాయికల్**

చదువు సంస్కారం కు ప్రాధాన్యత ఇచ్చిన విద్యార్థులు భావి జీవితంలో ప్రత్యేకంగా ఎదిగి అనుకున్నది సాధించ గలుగుతారని తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ ఉపాధి కల్పన ప్రాంతీయ అధికారి బెజ్జారపు రవీందర్ అన్నారు. బుధవారం రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల,బాలుర ఉన్నత పాఠశాల లో పదవతరగతి విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, పఠనాసక్తిని పెంపొందించుకొని పాఠ్య పుస్తకాలలోని విషయాన్ని అవగాహన చేసుకొని చదవాలని సూచించారు.చదువెంత వస్తే అంత యోగ్యత ఉంటుందని విషయపరిజ్ఞానం కలవారు ఉన్నత స్థాయి విజయాలు పొందుతారని అన్నారు.మన ప్రాంతంలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని శ్రమించే తత్వం ఉన్నవారికి నిరుద్యోగ సమస్యలు ఉండవని తెలిపారు. విద్యార్థులు ఒక లక్ష్యం సాధించాలనే తపన పట్టుదల తో కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి యస్.రాఘవులు,పాఠశాల సముదాయం ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు గట్టు రమేష్ నర్సయ్య ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వర శర్మ,పొన్నం రమేష్,రవీందర్,మల్లేశం,సత్యనారాయణ, అలిరాజా,గంగాధర్,శ్రీకాంత్,రాము,పి.రాజశేఖర్,పి.రమేశ్,ఎ.పద్మ,ఎ రజిత,యస్.శోభ,రాజమహ్మద్,హాస్టల్ వార్డెన్ భన్సినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జిఎం కార్యాలయంలో కోతుల హల్ చల్

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీ లోని ఆర్జీ–3, అడ్రియాల జిఎం కార్యాలయంలో కోతులు హల్ చల్ చేస్తున్నాయి. కోతులు వారం, పది రోజులకు ఒకసారి ఈ వైపు వస్తాయి. వచ్చిన నాలుగు గంటలు ఉద్యోగులను పరేషాన్ చేస్తాయి. ఆ సమయంలో ఉద్యోగులను కోతులు భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి.

**- పివీరావు, సూర్య, సెంటినరీ కాలనీ**




## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో అలసత్వం వహిస్తే అధికారులపై చర్యలు.

**- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.**

**సూర్య సారంగాపూర్**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో అలసత్వం వహిస్తే అధికారులపై చర్యలు తప్పవని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హెచ్చరించారు. సారంగాపూర్ మండల కేంద్రంలో ని రైతు వేదికలో బుధవారం సారంగాపూర్ మండలం ఆయా గ్రామాలకు చెందిన 89 మంది అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రొసీడింగ్ కాపీలను అందించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేద మధ్యతరగతి ప్రజలు చిరకాల వాంఛ సొంతింటి కల సాకారం అవుతుందని పేద ప్రజల పక్షాన తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సాం ఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ కు జగిత్యాల నియో జకవర్గ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు.సారంగాపూర్ మండలానికి గతంలో 571 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, ఇప్పటివరకు లబ్ధి దారులకు ఒక కోటి 62 లక్షల రూపాయల నిధులు వారి ఖాతాలో జమ అయ్యాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చౌడారపు గంగా ధర్, తహసీల్దార్ వహీదుద్దీన్, ఎంపీ ఓ సలీం, సారంగా పూర్ సింగిల్ విండో అధ్యక్షుడు ఏలేటి నరసింహారెడ్డి, గురునాథ మల్లారెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యుడు మనోహర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపీ సొల్లు సురేందర్, రాజేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ తోడేట్ శేఖర్ గౌడ్, నాయకులు ఢిల్లీ రామారావు, మ్యాకల శేఖర్, ప్రేమానందం, డిల్లి రామారావు, రవీందర్ రావు,కోల నరసింహారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## శివమార్కండేయ కోటినవదుర్గ ఆలయంలో అంగరంగ వైభవంగా అభిషేకాలు

**సూర్య కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని శివమార్కండేయ కోటినవదుర్గ ఆలయంలో పరమేశ్వరునికి ప్రీతిపాత్రమైన మాసశివరాత్రి సందర్భంగా స్పటిక లింగానికి భక్తులచే అభిషేకాలు అర్చకులు శ్రీధర్ శర్మ ఆధ్వర్యంలో బుధవారం ఆలయంలో అంగరంగవైభవంగా నిర్వహించారు. అనంతరం కార్తీకమాస సామూహిక సహస్ర దీపోత్సవం మహిళలు కుటుంబ సభ్యులతో కలిసి దీపాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జిల్లా ధనుంజయ్, పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘ అధ్యక్షులు గుంటుక ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్, సహాయ కార్యదర్శి గోసికొండ కుమార స్వామి, ఆలయ కార్యవర్గ సభ్యులు అందె రాజేంద్ర ప్రసాద్, ఆడెపు నరేష్ కుమార్, కట్కం రవికుమార్, అందె సురేష్, రుద్ర సురేష్, యువత ఉపాధ్యక్షులు బండి సురేష్, సంఘ నాయకులు గడ్డం మధు, చెన్న విశ్వనాథం, ఎక్కలదేవి గంగాధర్, రుద్ర సుధాకర్ , మాసం శంకర్, గోనె ఉమాపతి, అరిసెల్ల నరేష్ , మచ్చ కవిత, భీమనాతి రమేష్ తదితరులు పాల్గొన్నారు. అల్లెగణేష్ ఆధ్వర్యంలో భజన చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్కలదేవి ఆనంద్ , వేముల రవి,శ్రీనివాస్ రాజ్ (పులి స్వామి), జమున, శ్రీధర్, గంగాధర్, కైరంకొండ కిషన్, తుమ్మనపల్లి మహేష్ పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు

**- ఎస్సై కిరణ్ కుమార్**

**సూర్య పెగడపల్లి**



యువత మత్తుపదార్థాలు బానిసలు కావద్దని పెగడపల్లి ఎస్సై ఇ కిరణ్ కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శ్రీ వైష్ణవి హైస్కూల్లో బుధవారం సైబర్ నేరాలు, మత్తుపదార్థాలు, సోషల్ మీడియా, ఉపయోగాలు దుష్పరిణామాల పై విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువత డ్రగ్స్ గంజాయి వంటి సేవించి మత్తుపదార్థాలకు బానిస కావద్దన్నారు. నేటి పౌరులే భావితరాల నిర్మాణాలకు పునాదులని, చెడు వ్యసనాల బారిన పడకుండా, ఉన్నత విద్యా లక్ష్యాలతో ముందుకు సాగాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తో ఉండాలని, మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తప్పవని విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజశేఖర్, వేణుగోపాల్, బండవరం స్వామి పీసీ యాద శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా ఎన్.పి.డి.సి.ఎల్ విద్యుత్ సేవలకు దక్కిన గౌరవం

**- పెద్దపల్లి జిల్లా కు ప్రథమ స్థానం - పెద్దపల్లి-మంథని డివిజన్ లను రెండు, మూడు స్థానాలు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

వరంగల్ సర్కిల్ నార్తన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్(ఎన్.పి.డి.సి.ఎల్) పరిధి లో జిల్లాల వారీగా విద్యుత్ సేవలపై పనితనం ఆధారంగా తీసిన ర్యాంకింగ్ లలో పెద్దపల్లి జిల్లా కు అనేక ర్యాంకులు వచ్చాయి. ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ సిఅండ్ఎండి కర్నాటి వరుణ్ రెడ్డి ఈ ర్యాంకింగ్ ల ఆధారంగా వారి సేవలను గుర్తించి ప్రతిభ కనబర్చిన వారి వివరాలను వెల్లడించారు. పెద్దపల్లి జిల్లా కంపెనీ లో ప్రథమ స్థానం దక్కించుకుంది. పెద్దపల్లి డివిజన్ కంపెనీ లో ద్వితీయ స్థానంలో పెద్దపల్లి డిఈ దాసరి తిరుపతి, మంథని డివిజన్ తృతీయ స్థానంలో మంథని డిఈ వెగ్గలం ప్రభాకర్ సాధించారు. సబ్ డివిజన్ లలో ధర్మారం ప్రథమ,సుల్తానాబాద్ ద్వితీయ, కాల్వ శ్రీరాంపూర్ తృతీయ స్థానాలను సాధించారు. కంపెనీ లో మంచి స్థానాలు పొందినందుకు చాలా సంతోషంగా ఉందని, పెద్దపల్లి జిల్లా లో పనిచేసిన ప్రతి ఒక్క ఉద్యోగి కృషి ఫలితమే నని అందరూ ఇంజనీర్స్, అకౌంట్స్ స్టాఫ్ , ఓ%డ% ఎం స్టాఫ్ సమష్టి కృషి వల్లే సాధ్యమైందని పెద్దపల్లి జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ వడ్లకొండ గంగాధర్ తెలియచేశారు. విద్యుత్ వినియోగదారుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటిని సత్వరమే పరిష్కరిస్తూ, ఎక్కడా లో వోల్టేజ్ సమస్య లేకుండా అదనపు ట్రాన్స్ఫార్మర్ లను పెట్టిస్తున్నట్లు, వ్యవసాయ బావులకు,



బోర్లకు తొందరగా కనెక్షన్ లను ఇస్తున్నట్లు , సబ్ స్టేషన్ లలో కరెంట్ పోయిన వెంటనే వేరే ఫీడర్ నుండి కరెంట్ ఏర్పాటు చేస్తున్నట్లు . పెద్దపల్లి ఎస్ఈ తెలిపారు. పెద్దపల్లి జిల్లా లో పని చేస్తున్న స్టాఫ్ అందరికీ జిల్లాలో ర్యాంకుల పంట పండి నందులకు శు భాకాంక్షలు తెలిపారు. పెద్దపల్లి డివిజనల్ ఇంజనీర్ డి.తిరుపతి, మంథని డివిజనల్ ఇంజనీర్ ప్రభాకర్ ఆధ్వర్యం లో ఎస్.ఈ గంగాధర్ సారధ్యం లో జిల్లా లో ర్యాంకులు సాధించారు. ఇక ముమ్ముందు కూడా ఇలాగే పెద్దపల్లి జిల్లా ర్యాంకులు సాధించాలని ,అందరూ కష్టపడి పని చేయాలని ఎస్ఈ కోరారు.

### చాలా సంతోషంగా ఉంది :-

- పెద్దపల్లి జిల్లా ఎస్ఈ గంగాధర్



పెద్దపల్లి జిల్లా విద్యుత్ పనితీరుకు ర్యాంకింగ్ లు రావడం సంతోషంగా ఉంది. జిల్లాకు ప్రథమ స్థానం పెద్దపల్లి, మంథని డివిజన్ లకు, పలు సబ్ డివిజన్ లకు అవార్డులు రావడం మా ఉద్యోగుల పనితీరుకు నిదర్శనం.

### మంథని డివిజన్ కు తృతీయ స్థానం రావడం సంతోషకరం:-

- మంథని డిఈ వెగ్గలం ప్రభాకర్



మంథని డివిజన్‌కు తృతీయ స్థానం రావడం సంతోషకరం. విద్యుత్ వినియోగదారుల సమస్యలను ఎప్పట కప్పుడు తెలుసుకుంటూ వాటిని సత్వరమే పరిష్కరిస్తున్నాం. ఏక్కడ లో వోల్టేజ్ సమస్య లేకుండా అదనపు ట్రాన్స్ఫార్మర్లను పెట్టిస్తున్నాం. విద్యుత్ ఉద్యోగుల, అధికా రుల, సిబ్బంది కృషి తోనే ఈ ర్యాంకింగ్ వచ్చింది.

### సమస్యలు పరిష్కారం చేస్తునందుకే ఉత్తమ ర్యాంకింగ్‌లు:-


- పెద్దపల్లి డిఈ దాసరి తిరుపతి



సమస్యలు పరిష్కారం చేస్తునందుకే ఉత్తమ ర్యాంకింగ్ లు వస్తున్నాయి. సబ్ స్టేషన్ లలో కరెంటు పోయిన వెంటనే వేరే ఫీడర్ నుండి కరెంట్ ఏర్పాటు చేస్తున్నాం. పెద్దపల్లి డివిజన్ కు ర్యాంకింగ్ లో రెండో స్థానం రావడం సంతోషకరం.

## జీఎం కార్యాలయంలో "క్యాంటీన్" ఎందుకు బంద్ అయింది

**సూర్య, సెంటినరీ కాలనీ**




సెంటినరీకాలనీ లోని ఆర్జీ–3, అడ్రియాల జీఎం కార్యాలయంలో క్యాంటీన్ బంద్ ఎందుకు అయింది. గత శుక్రవారం నుంచి ఈ క్యాంటీన్ తెరుచుకోవడం లేదు. ఈ క్యాంటీన్ ఎందుకు బంద్ అయిందని ఎవరికి అర్థం కావడం లేదు. టిఫిన్, టీ కోసం ఉద్యోగులకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. వెంటనే క్యాంటీన్ తెరిపించాలని బీజేపీ సీనియర్ నాయకులు మెలుమూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

## సీఎం మంత్రి చిత్రపటాలకు పాలాబిషేకం

**సూర్య పెగడపల్లి**



మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మహిళలకు పంపిణీ కార్యక్రమం చేపట్టినందుకుగాను, సీఎం రేవంత్ రెడ్డి, లక్ష్మణ్ కుమార్ చిత్రపటాలకు మండల కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డలకు ఉచిత చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం సంతోష కరమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల అభివృద్ధి కోసం మహిళా సంఘాలు, ఉచిత బస్సు సర్వీసులు, పెట్రోల్ బంకులు, ఇందిరా క్రాంతి పేరుతో హొటల్ నిర్వహణ కోసం కృషి చేయడం, మహిళల లోనుకు సంబంధించిన వడ్డీ మాఫీ చేయడం, మహిళా సంక్షేమం కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి, మహిళలందరూ సంతోషంగా ధన్యవాదాలు తెలుపుతున్నారని అన్నారు. రాబోకాలంలో స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులను గెలిపించడానికి, ప్రజలంతా వేచి చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఓరగల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చాట్ల విజయభాస్కర్, చెట్ల కిషన్, లింగంపల్లి మహేష్ అడుప తిరుపతి, మండల నాయకులు సంధి మల్లారెడ్డి, తడగొండ రాజు, పూసాల తిరుపతి కడారి తిరుపతి, ఐలేని వంశీధర్ రావు ముదుగంటి పవన్ రెడ్డి, శ్యాం సుందర్ రెడ్డి, కృష్ణ హరి, మూల రాంరెడ్డి, తోట మల్లేశం, రాజు లింగాల తిరుపతి, కుంటాల బాబు, ముంజ మహిపాల్ గౌడ్, బొడ్డు రమేష్, బుర్ర సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## రిజర్వేషన్ల పై ప్రభుత్వం మాట మార్చడం సరికాదు

**- బిసి జేఏసి**

**సూర్య, హుజురాబాద్:**

స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో ప్రభుత్వం మాట మార్చడం సరికాదని హుజురాబాద్ బిసి జేఏసి నాయకులు అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని బిఎస్ఆర్ గార్డెన్ లో రిజర్వేషన్ల సాధన కోసం బిసి జేఏసి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు బిసి జేఏసి నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తాను ఇచ్చిన మాటను నీటి మూటగా మార్చి బిసిలకు పాత రిజర్వేషన్ పద్ధతిని స్థానిక సంస్థల ఎన్నికలలో అమలు చేస్తామని ఇటీవల రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత కామారెడ్డి డిక్లరేషన్ లో చెప్పిన విధంగా బిసిలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ చట్ట ప్రకారము అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ సాధించుకునే అంత వరకు అంతం కాదు... ఇది ఆరంభం అనే మాదిరిగా తమ పోరాటాన్ని రోజురోజుకు ఉదృతం చేస్తామని అన్నారు. బిసిల రాష్ట్ర నాయకత్వం బిసిల రిజర్వేషన్ మద్దతుగా రాష్ట్రమంతటా పర్యటించి బిసిల అందరిని చైతన్య పరచాలని అన్నారు. ఈ సమావేశంలో బిసి జేఏసి కన్వీనర్ చందుపట్ల జనార్ధన్, సందేల వెంకన్న, నాయకులు చిలకమారి శ్రీనివాస్, ఇప్పకాయల సాగర్, ఆకుల సదానందం, ఉప్పు శ్రీనివాస్, ఇప్పలపల్లి చంద్రశేఖర్, ఎర్రబొజ్జ నారాయణ, తడికమల శేఖర్, కట్కూరి రాజేందర్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బండారి సదానందం, తాళ్లపల్లి రమేష్ గౌడ్, ఎనగందుల వెంకటేశ్వర్లు, తొగరు బిక్షపతి, సొల్లు బాబు, మాదుగుల ఓదెలు, చల్లూరి రఘు చారి, దేవునూరి రవీందర్, రామ్ సారయ్య, చిట్యాల భాను, తాటిపాముల కనకయ్య, బొంగోని వెంకటయ్య, చీకట్ల సమ్మయ్య, దొంత హరికిషన్, గాజర్ల బుచ్చిరాజం, ఓడ్నాల ప్రభాకర్, కే. రామచంద్రం, గోస్కుల నాగమణి, మధుకర్, జూపాక శివమణి, గరవేణి శ్రీకాంత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ ను పరామర్శించిన మంత్రి వివేక్..

**సూర్య పెద్దపల్లి ప్రతినిథి**



అనారోగ్యంతో బాధపడుతున్న పాలకుర్తి మండలం కుక్కల గూడూరు గ్రామ మాజీ సర్పంచ్ శ్రీపతి శంకర్ ను రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మంగళవారం పరామర్శించారు. గత కొన్ని నెలలుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న శంకర్ ను తన ఇంటి వద్ద పరామర్శించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శలో మంత్రి వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టపర్తి నరేష్, తొగరి తిరుపతి, మహేష్, కోల లత కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండల కేంద్రంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని కాంగ్రెస్ పార్టీ బుధవారం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టిపిసిసి సభ్యులు, మాజీ జెడ్పిటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బసవయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆడెపు అజయ్, హుజురాబాద్ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, కోరెం రాజిరెడ్డి, ఉప్పుగల్లు మల్లారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొజ్జ చంద్రమౌళి, జిల్లా కార్యదర్శి బండారి తిరుపతి, షారుక్ తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**సూర్య కరీంనగర్**



ఇటీవల హఠాన్మరణం పొందిన ఎన్టీఆర్ వీరాభిమాని, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కళ్యాడపు ఆగయ్య కుటుంబాన్ని బుధవారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆగయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. హఠాన్మరణంపై విచారం వ్యక్తం చేస్తూ ఆతని కుటుంబ సభ్యులను ఓదార్చారు. పరామ ర్శించిన వారిలో ఐటీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, విజయవాడ కనదుర్గ దేవస్థాం డైరెక్టర్ తాళికోట హరికృష్ణ, టీడీపీ టీడీపీ నాయకులు సందెబోయిన రాజేశం, ఎర్రవెల్లి రవీందర్, ఎర్రవెల్లి వినీత్ తదితరులు ఉన్నారు. అనంతరం ఫార్వర్డ్ బ్లాక్ అధ్యక్షుడు బండు సురేందర్ రెడ్డి కుటుంబాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. హౌసింగ్ బోర్డులోని ఆయన ఇంటికి వెళ్లి సురేందర్ రెడ్డికి నివాళులర్పించారు.

## శంకరపట్నంలో బలవన్మరణం కేసు

**- ఇద్దరు నిందితులకు రిమాండ్**

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండల కేంద్రంలో కొన్ని రోజుల క్రితం చోటుచేసుకున్న రాములు బలవన్మరణం కేసులో ఇద్దరు నిందితులను కేశవపట్నం పోలీసులు అరెస్టు చేశారు. ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపానికి లోనై రాములు ఆత్మహత్య చేసుకున్నట్లు విచారణలో వెల్లడైంది. ఘటన స్థలంలో లభించిన సూసైడ్ నోట్ లో పేర్కొన్న తణుకు ప్రకాష్, తణుకు లక్ష్మీనారాయణ పేర్లను ఆధారంగా తీసుకుని పోలీసులు చర్యలు చేపట్టారు. సిపి ఆదేశాల మేరకు కేసు దర్యాప్తును వేగవంతం చేసిన పోలీసులు నిందితులను కోర్టులో హాజరుపర్చారు. అనంతరం వారిని న్యాయమూర్తి రిమాండ్‌కు తరలించారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి

**సూర్య పెగడపల్లి**



ఇటీవల మృతి చెందిన బాదిత కుటుంబాలను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన గంద్ర దేవేందర్ రావు, నంచర్ల గ్రామానికి చెందిన వేల్పుల రామక్క, అమీర్ శెట్టి అంజయ్య, ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబాలను బుధవారం మాజీ మంత్రి ఈశ్వర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ నాయకులు లోక మల్లారెడ్డి, మాదారపు కరుణాకర్ రావు, ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, ఉప్పులాంచ లక్ష్మణ్, మడిగేల తిరుపతి, కాశెట్టి వీరేశం, పలుమారు విజయ్ యాదవ్, మంత్రి హరిగోపాల్, నాగుల రాజశేఖర్ గౌడ్, బోగ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తరుగు పేరుతో ధాన్యంపై కోతలు మానుకోవాలి

**- మొక్కుబడిగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు - దళారులకు ప్రైవేట్ వ్యాపారులకు మేలు చేయడానికి కొనుగోలు చేయడం లేదు**

**- మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

**సూర్య, గంగాధర**

వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం పోసి ఇరవై రోజులు గడుస్తున్నా జాప్యం ఎందుకు జరుగుతుందని కరీంనగర్ మాజీ ఎంపీ వినోద్‌కుమార్ మండిపడ్డారు. మంగళవారం చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని వెంకంపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి సందర్శించారు.



పలువురు రైతులు ధాన్యం పోసి ఇరవై రోజులు గడుస్తున్నా తమను ఎవ్వరు పట్టించుకోవటం లేదన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ కేంద్రాలలో ధాన్యం కుప్పలు, కుప్పలు పోసుకొని కొనుగోలుకు ఎదురు చూస్తున్నా పట్టించుకోక పోవటంతో మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలను మొక్కుబడిగా ప్రారంభించి ధాన్యం కొనుగోలు చేయకపోవటం ప్రభుత్వ వైఫల్యం కాదా అని ప్రశ్నించారు. దళారులకు, ప్రైవేటు వ్యాపారులకు మేలు చేయటానికి బోనస్ 500 రూపాయలను ఎగ్గొట్టడానికి కొనుగోళ్లు చేయటం లేదన్నారు. ఈకార్యక్రమంలో బిఆరెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 డివిజన్ 8వ కాలనీ సిఈఆర్ క్లబ్ లో ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు ఆయుర్వేద వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఈ ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోవాలని ఏరియా అధికార ప్రతినిధి, పర్సనల్ ఎజిఎం అరవింద్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధులు బీపీ, షుగర్, కీళ్ల నొప్పులు, నడుము నొప్పులు, అస్తమా, చర్మ వ్యాధులు వంటి వాటికి పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## 21 నుండి తుమ్మనపల్లి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ట

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామంలోని శ్రీ శివ పంచాయతన పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఈనెల 21 వ తేది నుండి 23వ తేది వరకు ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ గాజుల కుమారస్వామి అన్నారు. 21న ఆలయంలో గణపతి పూజ, బలిహరణ, రక్షాబంధనం కార్యక్రమం, 22న గోపూజ, అగ్ని ప్రతిష్ట, ధ్వజస్తంభ, వాస్తు పూజ, వాస్తు హెూమం, 23న ధ్వజస్తంభ యంత్ర ప్రతిష్ట, శాంతి కళ్యాణం, సీతారామ కళ్యాణం వేద పండితులు చెరుకుపల్లి నిఖిల్ కుమార్ ఆచార్యులు, కంచర్ల రాఘవాచార్యులు, ఇతర పూజలచే శాస్త్రోత్తకంగా సాంప్రదాయ బద్ధంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.

## ఆర్టీసీ బస్సు డిపో నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**




పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బస్ డిపో నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు శంకుస్థాపన చేశారు. అనంతరం బస్ డిపో ఏర్పాటు చేయనున్న పాత ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డిపో ఏర్పాటు పెద్దపల్లి ప్రజల చిరకాల వాంఛ అని అన్నారు. 4 ఎకరాల 34 గుంటల భూమిని ఆర్టీసీకి ఇచ్చినట్టు తెలిపారు. సివిల్ సప్లై గోదాం, %జుజు% కార్యాలయం, మండల పరిషత్ తదితర కార్యాలయాలను తరలించి ఆ ప్రదేశాల్లో డిపో నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. 6 నుండి 8 నెలల్లో డిపో పూర్తి చేసి, ఇక్కడి నుండే బస్సులు నడిచే విధంగా ప్లాన్ చేయడం జరిగిందని అన్నారు. బస్ డిపో మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ గౌడ్, దుద్దిల్ల శ్రీధర్ బాబు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్టీసీ అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బందులు లేకుండా వైద్యం అందించాలి.

**- నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు**

**సూర్య, మెట్‌పల్లి:-**



ఆసుపత్రికి వచ్చే పేదలకు ఆస్పత్రి నిర్వాహకులు మెరుగైన వైద్య సేవలను అందించాలని. వైద్య సేవల కోసం వచ్చే ప్రజలకు ఇబ్బందులను కలిగించవద్దని నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు అన్నారు. ఇటీవల పట్టణంలో సాయి సంజీవని ఆసుపత్రి కొత్త భవనంలోకి మార్చి పునః ప్రారంభం జరుపగా ఆసుపత్రి వైద్యులు త్రిలోక్ కుమార్ ఆహ్వానం మేరకు బుధవారం ఆస్పత్రిని సందర్శించి శుభాకాంక్షలు తెలిపారు.

## బిసి రిజర్వేషన్లు రాజ్యాంగపరంగా కావాలి

**- రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు**

**సూర్య, హుజురాబాద్ రూరల్**



బిసిల ప్రగతికి, సాధికారతకు రిజర్వేషన్లు అవసరమని, ఇవి రాజ్యాంగ పరంగా సమ్మతంగా కావాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు అన్నారు. బుధవారం హుజురాబాద్ మండలం శాలపల్లి - ఇందిరానగర్ గ్రామంలోని దినేష్ కన్వెన్షన్ సెంటర్ లో మానవ హక్కుల వేదిక ఆధ్వర్యం లో బిసిల హక్కులు బిసిలకే దక్కాలి అనే నినాదంతో సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ రిజర్వేషన్లు బిక్ష కాదని, ఇది బిసిల ప్రజాస్వామిక హక్కు అని, దీనిని సాధించడానికి బిసిలంతా ఐక్యంగా ఉద్యమించాలన్నారు. విద్య, ఉద్యోగ ఉపాధి రంగాలతో పాటు స్థానిక సంస్థలు చట్టసభల్లో కూడా బిసిల జనాభా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలని అన్నారు. రిజర్వేషన్లు కల్పించేందుకు కోర్టులు అడ్డు రాకుండా రాజ్యాంగ బద్దంగా చట్టం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఏకమై పెంచిన రిజర్వేషన్ల చట్టబద్ధత కోసం పోరాడాలన్నారు. ఈ సదస్సులో మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య, రిటైర్డ్ ప్రొఫెసర్ మురళి మనోహర్, హెచ్ఆర్ఎఫ్ నాయకులు రంగు రాజేశం, తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు, జీవన్ కుమార్, పలు బిసి ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## స్వగ్రామం చేరిన గల్ఫ్ మృతదేహం

**- ఇంటికి చేర్చి అంత్యక్రియల్లో పాల్గొన్న సాటా గల్ఫ్ సంఘం**

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణానికి చెందిన సుతారి ధర్మయ్య ఇటీవల సౌదీ లోని జెడ్డా రోడ్ ప్రమాదంలో మృతి చెందాడు. కాగా సౌదీ అరేబియా తెలుగు అసోషియేషన్ సంఘం మృతదేహం స్వగ్రామం చేరేలా కృషి చేసి, అంత్యక్రియల్లో పాల్గొన్నారు. నవంబర్ లో సౌదీ అరేబియాలోని జెద్దా నగరంలో ఘోర రోడ్ ప్రమాదంలో ధర్మయ్య దురదృష్టవశాత్తూ ప్రాణాలు కోల్పోయారు. ఈ దుఃఖకర సంఘటన ఆయన కుటుంబానికి తీవ్రమైన విశాదాన్ని కల్గించింది. సాటా రియాద్ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ మచ్చ, సౌదీ అంబాసి తో సమన్వయం చేసి, కంపెనీ హెచ్.ఆర్. మేనేజర్ సహాయంతో హైదరాబాద్ నుండి ధర్మయ్య కుటుంబానికి సంబంధించిన అంత్యక్రియల వరకు అన్ని ఏర్పాట్లను చూసుకున్నారు. బాధిత కుటుంబానికి ఉచిత అంబులెన్స్, సంబంధిత అధికారులతో సమన్వయం, ఇతర అవసరాలు అన్ని సమకూర్చారు. ఈ కార్యక్రమం లో సాటా రియాద్ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ మచ్చను సాటా కోర్ టీం సభ్యులు మల్లేశన్, శర్వాణి విద్యాధరణి, కోకిల ఓత్లూరి, ప్రీతి చౌహాన్, సునీతఅవినాష్, ముదిగొండ శంకర్, మహ్మద్ నూరుద్దీన్, ఖాజా ముజమ్మిల్ ఉద్దీన్, దూడం సంజీవ్, పళ్ళికొండ సంజీవ్, సింగూ నరేష్ కుమార్, అహ్మద్ అబ్దుల్ కరీం, మహమ్మద్ అబ్దుల్ ఘఫ్ఫార్, మిధున సురేష్, యోగేష్ బాబు, మురళీ క్రిష్ణ బూసి, లోకేష్ తాళ్ల, అబ్దుల్ నయీం ఖయ్యూమ్, అయాజ్, అహ్మద్ మోహియుద్దీన్ రోజ్దార్ సయ్యద్ (అస్లాం), ఫణి కుమార్ అయ్యగారి, పెంటపాటి శ్రీ చరణ్, మహమ్మద్ కమిల్ తదితరులు అభినందించారు.

## దుద్దిళ్ల చేయూత

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కమాన్పూర్ ఎక్స్ రోడ్ నందు మెతుకు మల్లేష్ అనారోగ్యంతో మరణించడం వల్ల వారి కుటుంబాన్ని కమాన్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు పరామర్శించి, వారికి దుద్దిళ్ల కుటుంబం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గుడిసెల సారయ్య, కొంతం శ్రీనివాస్, బొజ్జ సతీష్, యూసుఫ్ లల్లు, కామెర నరేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## చివరి కార్తీకమాసం సందర్బంగా జిల్లా గౌడ సంఘం సభ్యులకు వనభోజనాలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల పట్టణంలోని శ్రీ గుట్ట రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో అత్యంత పవిత్రమైన కార్తీకమాసం చివరి వారంలో జిల్లా మాజీ గ్రంధాలయం సంస్థ చైర్మన్ గౌడ్ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రముఖ వైద్యుడు డాక్టర్ గొల్లపల్లి చంద్రశేఖర్ మాదవి లత గౌడ్ దంపతులు భక్తులకు భోజనాలు ఏర్పాటు చేశారు. అనంతరం డాక్టర్ మాట్లాడుతూ కార్తీకమాసం శుభ సందర్భంగా నేల రోజుల నుండి భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో భగవంతుని ఆరాధలో నిమగ్నమైన ఉన్న సందర్భంగా భోజనాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న గౌడ సంఘం నాయకులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎస్సై రమచంద్రం గౌడ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆనంద్ గౌడ్, రిటైర్డ్ సిఐ రాజమౌళి , డాక్టర్ జయంతి గౌడ్, డాక్టర్ రాజేందర్, డాక్టర్ గాయత్రి గౌడ్, సత్యనారాణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మల్లేశం గౌడ్, సాయి గౌడ్, కొత్తకొండ గంగాధర్ గౌడ్, గొల్లపల్లి తిరుపతి గౌడ్, గొల్లపల్లి శ్రీకాంత్ గౌడ్ సల్లూరి రాజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## మహిళా అభ్యున్నతీకి కాంగ్రెస్ పార్టీ కృషి.

**- జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి.**

**సూర్య జగిత్యాల టౌన్**



రాష్ట్రంలోని మహిళ సోదరిమణుల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్రం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి అన్నారు. ఇందిరా గాంధీ జన్మదినం సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక భగినీ నివేదిత ఆశ్రమంలో ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్క లంబ, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు ఆదేశాల మేరకు నారీ మహిళా ఆరోగ్య సంకల్పం ప్రియదర్శిని ఉడాన్ ( సానిటరీ ) కార్యక్రమం లో భాగంగా బుధవారం ఆశ్రమ విద్యార్థులకు మహిళా కాంగ్రెస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సానిటరీ న్యాప్ కిన్స్ ని పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు అనిత, కాంగ్రెస్ నాయకురాలు రూప తదితరులు ఉన్నారు.

## మా అనాధ వృద్ధాశ్రమంలోని వృద్దులకు.. బ్రహ్మకుమారిస్ సృజనాత్మకత పై అవగాహన.

**సూర్య గంభీరావుపేట**




మండల కేంద్రంలోని మా అనాధ వృద్ధాశ్రమంలో ప్రజాపిత బ్రహ్మకుమారి సంస్థ వారు బుధవారం వృద్ధులకు సృజనాత్మక క్లాసులు నిర్వహించారు. పలు రకాల బ్రీతింగ్ ఎక్సర్సైజులు, మనశ్శాంతిగా ఎలా జీవించాలో వృద్ధులకు వివరించారు. అనంతరం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు మల్లు గారి నరసయ్య గౌడ్, బ్రహ్మకుమారి లలితపాల్గొన్నారు.

## జాతీయస్థాయి రెస్క్యూ పోటీలకు న్యాయనిర్ణేతగా డాక్టర్ రాజేశ్వర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



జాతీయస్థాయి మైన్స్ రెస్క్యూ పోటీలు-2025 న్యాయనిర్ణేతగా (జడ్జిగా) సింగరేణి సంస్థ డాక్టర్ ఎల్కటూరి రాజేశ్వర్ నియమితులయ్యారు. 54 వ జాతీయ స్థాయి రెస్క్యూ పోటీలు డిసెంబర్-01వ తేదీ నుంచి 07 వ తేదీ వరకు నాగపూర్ పట్టణంలో మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ (ఎంఓఐఎల్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. దేశంలో మైనింగ్, మెటల్ సంస్థల నుండి పురుషులు, మహిళల నుంచి 35 జట్లు పాల్గొంటున్నాయి. ఇందులో డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ నుంచి ఫస్ట్ ఎయిడ్ పరీక్షల నిర్వహణకు 30 మంది జడ్జీ (న్యాయ నిర్ణేత) లను నియమించారు. ఇందులో మన సింగరేణి నుంచి డాక్టర్ ఎల్కటూరు రాజేశ్వర్ ఎంపికయ్యారు. డాక్టర్ రాజేశ్వర్ 1998వ సంవత్సరంలో సింగరేణిలో చేరారు. గత 25 సంవత్సరాలుగా ఫస్ట్ ఎయిడ్ పై రెస్క్యూ సభ్యులకు శిక్షణ ఇస్తున్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఫస్ట్ ఎయిడ్ జడ్జిగా వ్యవహరిస్తున్నారు. ఈయన ప్రస్తుతం హైదరాబాదులోని సింగరేణి భవనంలో సీనియర్ మెడికల్ సూపరింటెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు. రెండుసార్లు సీఅండ్ఎండీ చేతుల మీదుగా క్యాష్ అవార్డు అందుకున్నారు.

# పునరుత్పాదక ఇంధన రంగంలో ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీతో సింగరేణి ఒప్పందం

**- సింగరేణి గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల నిర్మాణం, విద్యుత్ అమ్మకంలో సహకారానికి అంగీకారం**

**- సింగరేణి సీఎండీ నూనావత్ బలరాం నాయక్ సమక్షంలో ఒప్పందం**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ పునరుత్పాదక ఇంధన రంగంలో విద్యుత్ ప్రాజెక్టులను పెద్ద ఎత్తున చేపట్టబోతున్న నేపథ్యంలో ప్రముఖ జాతీయ స్థాయి విద్యుత్ ఉత్పాదక సంస్థ ఎన్టీపీసీ వారి అనుబంధ కంపెనీ ఎన్ జీఈఎల్ (ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్) తో ఒక కీలక ఒప్పందం కుదుర్చుకుంది. బుధవారం హైదరాబాద్ లో జరిగిన ఒప్పంద కార్యక్రమంలో సింగరేణి సీఎండీ నూనావత్ బలరాం నాయక్ తో పాటు సంస్థ డైరెక్టర్లు, ఎన్ జీఈఎల్ తరఫున ఉన్నతాధికారులు ఆర్. మౌర్య, బిమల్ గోపాల చారి పాల్గొన్నారు. ఒప్పంద వివరాలను సింగరేణి సంస్థ ఛైర్మన్ నూనావత్ బలరాం నాయక్ వివరిస్తూ సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా పలు పునరుత్పాదక ఇంధన రంగంలో ప్లాంట్లను నెలకొల్పాలని నిర్ణయించిందని, జాతీయ స్థాయిలో విద్యుత్ పాదనలో దశాబ్దాల అనుభవం ఉన్న ఎన్టీపీసీ సహకారాన్ని తీసుకోదలచామని, ఎన్టీపీసీ సంస్థ గ్రీన్ ఎనర్జీ ఉత్పాదన కోసం ఏర్పాటు చేసిన ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ సంస్థతో కీలక ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. సింగరేణి సంస్థ మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని వద్ద 500 మెగావాట్ల




పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని, అలాగే సోలార్ విద్యుత్తును 5 వేల మెగావాట్లకు పెంచాలని నిర్ణయించిందని, మణుగూరు వద్ద జియో థర్మల్ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని యోచిస్తోందని, గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ కూడా నిర్మించాలన్న లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు. ఈ నేపథ్యంలో విద్యుత్ ఉత్పత్తి రంగంలో అపార అనుభవం గల ఎన్టీపీసీ తోనూ అనుబంధ సంస్థ అయిన ఎన్ జి ఈ ఎల్ కంపెనీ తోనూ ఒప్పందం కుదుర్చుకోవడం ఒక శుభ పరిణామం అన్నారు. గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ ల ఏర్పాటులో సాంకేతిక సహాయం లేదా ఉమ్మడి భాగస్వామ్యం అంశం కూడా పరిశీలిస్తున్నామన్నారు. భవిష్యత్ లో సింగరేణి గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ ల ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్తును విక్రయంలోనూ ఎన్టీపీసీ సహకారం తీసుకోనున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్టీపీసీ అనుబంధ సంస్థ ఎన్ జీఈఎల్ ఉన్నతాధికారి బిజినెస్ డెవలప్మెంట్ హెడ్ బిమల్ గోపాలాచారి, హెడ్ (సివిల్ ఇంజనీరింగ్) ఆర్.ఆర్.మౌర్యలు మాట్లాడుతూ సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి తో పాటు గ్రీన్ ఎనర్జీ రంగంలోకి కూడా ప్రవేశించడం ఆహ్వానించదగ్గ పరిణామం అన్నారు. తాము కూడా గ్రీన్ ఎనర్జీ వైపు వేగంగా అడుగులు వేస్తున్నామని ఇరువురి పరస్పర సహకారం మరియు భాగస్వామ్యంతో దేశ విదేశాల్లో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ లు ఏర్పాటు చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఒప్పందం అనంతరం ప్రాజెక్టుల వారీగా సమీక్ష నిర్వహిస్తామని ఇరుపక్షాలకు లాభదాయకమైన ప్రాజెక్టులను ఎంపిక చేసి నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. 13 దశాబ్దాల సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణితో కలిసి నడవడం ఆనందంగా ఉందని అన్నారు. సింగరేణి డైరెక్టర్ (ఈఅండ్ఎం)ఎం.తిరుమలరావు, ఈడీ (ఎస్టీపిపి) చిరంజీవులు, జీఎం (కో-ఆర్డినేషన్, మార్కెటింగ్)తాడబోయిన శ్రీనివాస్, జీఎం విశ్వనాథరాజు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థ లోగో ను గుండెలపై పచ్చబొట్టుగా...

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఇల్లందు ప్రాంత పర్యటనలో 'సిరుల తల్లి సింగరేణి' లోగో ను తన గుండెలపై శాశ్వతంగా నిలిచేలా పచ్చబొట్టు వేయించుకున్న యువ అభిమాని ని చూసి సీఎండీ నునావత్ బలరాం నాయక్ ఆశ్చర్యం వ్యక్తం చేయడంతో పాటు ఆనందం తో హృదయపూర్వకంగా అభినందించారు. సింగరేణి సంస్థ పట్ల ప్రజలు చూపుతున్న ప్రేమ, విశ్వాసాన్ని ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా పచ్చ బొట్టు వేయించుకున్న అభిమానిని సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నూనావత్ బలరాం నాయక్, డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ, కొప్పుల వెంకటేశ్వర్లు అభినందించారు.



## విజేతలకు బహుమతి ప్రదానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని కంఫర్ట్ గ్రామర్ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పాఠశాలలో బాలల విద్యార్థులకు కలరింగ్, డ్రాయింగ్ పోటీలను ఎస్ బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ వారు నిర్వహించడం జరిగింది. చాలా మంది విద్యార్థులకు చిత్రలేఖన పోటీల్లో పాల్గొని అద్భుతమైన ప్రదర్శన చేశారు. పిల్లలు గీసిన చిత్రాలను చూసి ఎస్ బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు. అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమెంటోతో సత్కరించడం జరిగింది . పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రగతి పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఏం.మురళి మోహన్, బి.రమేష్, రహిమా బీ, పాఠశాల కరస్పాండెంట్ వినయ్ కుమార్, ప్రిన్సిపాల్ సౌమ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు.

**- మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు.**

**- పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ఉక్కు మహిళ ఇందిరా గాంధీ మొట్టమొదటి మహిళా ప్రధాన మంత్రిగా భారతదేశానికి ఎనలేని సేవలు అందించారని పెద్ద పెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. బుధ వారం మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి వేడుకలను శ్రీరాం పూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంది రాగాంధీ చిత్రపటానికి పూల మాలలలేసి నివాళులర్పించారు. ఈ వేడుకల్లో పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు పాల్గొని మాట్లాడుతూభారతదేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రిగా ఎన్నికై దేశానికి ఎనలేని సేవలు చేసి, దేశవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇల్లు నిర్మించి, భూమి లేని నిరుపేదలకు భూములు పంచి నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా ఇందిరమ్మ నిలిచిపోయిందని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, శ్రీరాంపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాజనవేన సదయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు,యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సోన్నయి టెంకం శివ రామకృష్ణ, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మార్కెట్ డైరెక్టర్లు ,పిఏసిఎస్ డైరెక్టర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టులో బొగ్గు నాణ్యత వారోత్సవాలు

**- క్విజ్ పోటీలు నిర్వహణ**

**సూర్య, సెంటినరీ కాలనీ**



బొగ్గు నాణ్యత వారోత్సవాలు - 2025 సందర్భంగా బుధవారం అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టులో క్విజ్ పోటీల కార్యక్రమాన్ని నిర్వహించారు. క్విజ్‌లో సరిగా సమాధానాలు చెప్పిన ఉద్యోగులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 190/240 మస్టర్లు పూర్తి చేసిన 152 బదిలీ కార్మికులకు జనరల్ అసిస్టెంట్లుగా నియమితులైనట్లు కార్యాలయ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. గని మేనేజర్ హస్తి పెంచలయ్య క్విజ్ విజేతలకు, అలాగే జనరల్ అసిస్టెంట్లుగా ప్రమోషన్ పొందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్మికులు విధులకు క్రమం తప్పకుండా హాజరై పని చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ ఇన్‌ఛార్జ్ కె. సమ్మయ్య, వెల్ఫేర్ ఆఫీసర్ అదే.మధు, సీనియర్ అండర్ మేనేజర్ నరసింహారావు, యూనియన్ ప్రతినిధులు ఇప్ప.గంగాధర్, శర్వన్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## హాలో మాల.. ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి..!

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఈ నెల 26న హాలో మాల... చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాల మహానాడు సంఘం నాయకులు కోరారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద మంగళవారం భారత రాజ్యాంగ రచయిత డా, బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు హాలో మాల.. ఛలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు మాట్లాడారు. భారత రాజ్యాంగ పరిరక్షణకు ఎస్సీల రిజర్వేషన్ కొరకు మాలలకు జరుగుతున్న అన్యాయాల గురించి కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయడం కోసం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు మంథని నియోజకవర్గం ఇంచార్జి కందుగుల రాజన్న, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పాల పోచమల్లయ్య, మాల మహానాడు నాయకులు మట్ట రాజయ్య, దాసరి రామస్వామి, కొండ వెంకటేష్, డబ్బేట రాజేష్, మట్ట నర్సయ్య, పూరేళ్ళ రాజేష్, రాజేందర్, చీటీ తిరుపతి, కందుల రాజయ్య, పోచమల్లయ్య, అంబటి కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ పరామర్శ-ఆర్థిక సహాయం

**-పేద కుటుంబానికి బియ్యం,నిత్యావసర సరుకులు అందజేత**

**- సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల**

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సుభాష్ నగర్ కు చెందిన కుందారపు సది-రజిత కుమారుడు కుందారపు రాజు కుమార్ (రోహిత్) వయసు 24 సంవత్సరాలు ఇటీవల అకస్మాత్తుగా మరణించారు. ఈ విషయం తెలిసిన సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాలు వెంకటస్వామి తన సభ్యులతో వెళ్లి మరణించిన రోజున వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తిరిగి బుధవారం ఫౌండేషన్ సభ్యులతో నిత్యావసర సరుకులతో పాటు 25 కిలోల బియ్యం అందజేశారు. అలాగే రోహిత్ స్నేహితుడు జూపాక బాను తండ్రి జూపాక శంకర్ కూడా తన వంతు సాయంగా 25 కిలోల బియ్యం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కన్నూరి నగేష్, సెక్రటరీ చిప్పకుర్తి అరవింద్ సభ్యులు దేవునూరి చంద్రమౌళి, దండె తిరుపతి, చెన్నోజు చంద్రశేఖర్, కుక్క ప్రసాద్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## ఆది వరాహస్వామి దేవాలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుప్రసిద్ధ స్వయం భూ దేవస్థానమైన ఆది వరాహస్వామి క్షేత్రంలోని కళ్యాణ మండపంలో బుధవారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని ఐఎన్టీయూసీ కార్యాలయంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు సూచన మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, తాజా మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య, మాజీ జెడ్పీటీసీ మైదం భారతి వరప్రసాద్, మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి, రామగిరి మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అవినాష్ గౌడ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి రెస్క్యూ పోటీలకు న్యాయనిర్ణేతగా డాక్టర్ రాజేశ్వర్

**సూర్య, సెంటినరీ కాలనీ**

జాతీయస్థాయి మైన్స్ రెస్క్యూ పోటీలు-2025 న్యాయనిర్ణేతగా(జడ్జిగా) సింగరేణి సంస్థ డాక్టర్ ఎల్కటూరి రాజేశ్వర్ నియమితులయ్యారు. 54 వ జాతీయ స్థాయి రెస్క్యూ పోటీలు డిసెంబర్-01వ తేదీ నుంచి 07 వ తేదీ వరకు నాగపూర్ పట్టణంలో మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ (ఎంఓఐఎల్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. దేశంలో మైనింగ్, మెటల్ సంస్థల నుండి పురుషులు, మహిళల నుంచి 35 జట్లు పాల్గొంటున్నాయి. ఇందులో డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ నుంచి ఫస్ట్ ఎయిడ్ పరీక్షల నిర్వహణకు 30 మంది జడ్జీ (న్యాయ నిర్ణేత) లను నియమించారు. ఇందులో మన సింగరేణి నుంచి డాక్టర్ ఎల్కటూరు రాజేశ్వర్ ఎంపికయ్యారు. డాక్టర్ రాజేశ్వర్ 1998వ సంవత్సరంలో సింగరేణిలో చేరారు. గత 25 సంవత్సరాలుగా ఫస్ట్ ఎయిడ్ పై రెస్క్యూ సభ్యులకు శిక్షణ ఇస్తున్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఫస్ట్ ఎయిడ్ జడ్జిగా వ్యవహరిస్తున్నారు. ఈయన ప్రస్తుతం హైదరాబాదులోని సింగరేణి భవనంలో సీనియర్ మెడికల్ సూపరిండెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు. రెండుసార్లు సీఅండ్ఎండీ చేతుల మీదుగా క్యాష్ అవార్డు అందుకున్నారు.

# సింగరేణి నుంచి జాతీయ స్థాయి రెస్క్యూ కాంపిటీషన్ కు మూడు జట్లు

**-డిసెంబర్ 1 నుంచి 7 వరకు నాగపూర్ లో... -పాల్గొననున్న 35 జట్లు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

జాతీయ స్థాయిలో రెస్క్యూ పోటీలకు సింగరేణి సంస్థ నుంచి మూడు జట్లు పోటీకి సిద్ధమవుతున్నాయి. 54వ ఆల్ ఇండియా మైన్స్ రెస్క్యూ కాంపిటీషన్-2025 పోటీలు మహారాష్ట్రలోని నాగపూర్ పట్టణంలో మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ ( ఎం ఓ ఐ ఎల్) ఆధ్వర్యంలో, డబ్ల్యు.సి.ఎల్. ఆధ్వర్యంలో మైన్ రెస్క్యూ సెషన్ లో పోటీలు జరుగుతాయి. డిసెంబర్ 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు ఈ పోటీలు నిర్వహిస్తారు.

**- రెస్క్యూ పోటీలకు 35 జట్లు:-**

దేశంలోని మైన్స్ , మెటల్ గనుల మధ్య జరిగే జాతీయ స్థాయి మైన్స్ రెస్క్యూ కాంపిటీషన్ పోటీలలో 35 జట్లు పాల్గొంటాయి. మైనింగ్ లో డబ్ల్యూ.సి.ఎల్ నుంచి 3 జట్లు, ఈసీఎల్ నుంచి 3 జట్లు, ఎంసీఏ నుంచి 3 జట్లు, సీసీఎల్ నుంచి 2 జట్లు, బీసీసీఎల్ నుంచి 2 జట్లు, సాయిల్, సిస్కో, టాటా స్టీల్, అంబుజా సిమెంట్ నుంచి ఒక్కొక్క జట్టు చొప్పున మొత్తం 28 పురుష జట్లు, 7 మహిళా జట్లు పాల్గొంటాయి. మెటల్ మైన్స్ నుంచి ఎంఓఐఎల్ నుంచి రెండు జట్లు, హెచ్ టు ఎల్ నుంచి మూడు జట్లు, యూ సి ఐ ఎల్ నుంచి రెండు జట్లు, హెచ్సీఎల్ నుంచి రెండు జట్లు, ఐఎంఎఫ్ఏ నుంచి ఒక జట్టు, హెచ్ జి ఎం ఎల్ నుంచి వంటి చొప్పున 9 పురుషుల జట్లు, 2 మహిళా జట్లు పాల్గొంటున్నాయి.

**సింగరేణి నుంచి 2 పురుషుల జట్లు, ఒక్క మహిళా జట్టు:-**

**- జీఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**

సింగరేణి సంస్థ నుంచి రెండు పురుష జట్లు, ఒక మహిళా జట్టు పాల్గొంటున్నాయని రెస్క్యూ జీఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఒక్కొక్క



జట్టులో మేనేజర్, కోచ్, 8 మంది మెంబర్లు ఉంటారని తెలిపారు. నాగపూర్ డబ్ల్యూ.సీ.ఎల్ సంస్థ రెస్క్యూ స్టేషన్ లో పోటీలు ప్రారంభమవుతాయని, ఎం ఓ ఐ ఎల్ సంస్థలో రెస్క్యూ పోటీలు జరుగుతాయని , మన్సూర్ మైన్ లో రెస్ట్ రికవరీ, ఫస్ట్ ఎయిడ్ పోటీలు జరుగుతాయి. జనరల్ ప్రైజ్, బెస్ట్ రెస్క్యూ, ఫస్ట్ ఎయిడ్, ఎఫ్ ఏ బి, థియరీ, స్టాట్యుటరీ, బెస్ట్ క్యాప్టన్, మెంబర్, రోప్ రెస్క్యూ, రోప్ రిలే వంటి పోటీలకు బహుమతులు ఉంటాయి. ఈ పోటీలకు ఆర్జీ-2 రెస్క్యూ స్టేషన్ లో సభ్యులందరూ ప్రత్యేక శిక్షణ పొందుతున్నారు.

# యాసంగికి సిద్ధమైన శంకరపట్నం రైతులు

**- వరి కొయ్యలు కాల్చొద్దని వ్యవసాయ శాఖ సూచనలు**

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండలంలో వానాకాలం వరి కోతలు ముగియడంతో యాసంగి పంటల సిద్ధోత్సాహం కనిపిస్తోంది. ఈసారి అధిక వర్షపాతం కారణంగా చెరువులు, కాలువలు, బావుల వంటి సాగునీటి వనరులు సమృద్ధిగా లభ్యమవుతుండటంతో రైతులు మళ్లీ వరి సాగు వైపు సాగుతున్నారు. మండలంలో మొత్తం 34 వేల ఎకరాల సాగు భూమిలో గత వానాకాలంలో 24 వేల ఎకరాల్లో వరి వేశారు. అయితే కోతల అనంతరం కొంత మంది రైతులు వరి కొయ్యలను కాల్చుతున్నట్టు అధికారులు గుర్తించారు. ఇలా చేయడం వలన గాలి కాలుష్యం పెరగడం, పొలం పై పొర కట్టిపడి నీరు చొరబడకపోవడం, మిత్ర పురుగులు నశించడం వంటి ప్రతికూల ప్రభావాలు కనిపిస్తాయని వ్యవసాయ శాఖ స్పష్టం చేసింది. దీంతో భూసారం తగ్గి తదుపరి పంటల దిగుబడులకు హానికరమవుతుందని హెచ్చరించింది. వరి అవశేషాలను కాల్చకుండా ఎకరాకు సింగిల్ సూపర్ పాస్ఫేట్ లేదా కాంప్లెక్స్ ఎరువును చల్లి నీరు పెట్టడం, లేక రోటవేటర్తో మట్టిలో కలియదూయడం ఉత్తమమైన పద్ధతులని తెలిపారు. గ్రామాల వారీగా సందర్శించి రైతులకు అవగాహన కల్పిస్తున్నప్పటికి, ఇంకా కొన్ని చోట్ల కాల్చే పద్ధతి కొనసాగుతోందని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు.



**వరి కొయ్యలు కాల్చొద్దు..**

**- మండల వ్యవసాయ అధికారి వెంకటేష్**

మండలంలోని గ్రామాలను సందర్శిస్తూ రైతులకు వరి అవశేషాలను కాల్చకుండా ఉండాలని అవగాహన కల్పిస్తున్నామని మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ తెలిపారు. కొన్ని చోట్ల ఇంకా కాల్చే పద్ధతి కొనసాగుతున్నప్పటికి, వాటిని ఎరువుగా మట్టిలో కలిపితే మట్టి సేంద్రియత పెరిగి పంటలకు మేలు చేస్తుందని చెప్పారు. ఇలా చేయడం వల్ల దిగుబడులు పెరిగి రైతులకు మంచి లాభాలు చేకూరుతాయని ఆయన సూచించారు.



# ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

**- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనతగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు**

**సూర్య రుద్రంగి**

ఇందిరమ్మ రాజ్యాన్ని అందించడమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం రుద్రంగి మండల కేంద్రంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలకు ప్రభుత్వ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ మాట్లాడుతూ ఇందిరమ్మ గరిబీ హఠావో అనే నినాదంతో దేశంలోని ప్రతి పేద వాడికీ కూడు, గుడ్డ, వసతి కల్పించాలని అనేక సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న వీర మహిళ అని కొనియాడారు, భారతదేశ ప్రజలకు సేవ చేయడమే జీవిత లక్ష్యంగా పేదలకు అండగా నిలిచిన ప్రధానిగా చరిత్రలో లిఖించబడిందన్నారు. ఇందిరా గాంధీ దేశ ప్రజల మనసు గెలుచుకున్న ఉక్కు మహిళదేశ ఏకత్వం, సమగ్రత కోసం ఆమె చేసిన కృషి మరువ లేనిది అన్నారు. ఇందిరమ్మ ఈ దేశానికి అందించిన సేవలు నాటితరం నాయకులకే కాదు తరతరాలను నిలిచిపోతుందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిర గాంధీ ఆలోచన విధానంతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. దేశం కోసం ఇందిరమ్మ తన ప్రాణ త్యాగం చేసిన వీర మహిళా అని అన్నారు.గరీబీ హటావో బ్యాంకుల జాతీయ కరణ వంటి అనేక కార్యక్రమాలను అమలు అమలు చేశారన్నారు.ఇందిరా అంటే ఇండియా గా వారు పరిపాలన కొనసాగించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏం సి చైర్మన్ చెలకల తిరుపతి, మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి, నాయకులు తర్రె మనోహర్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఎర్రం గంగ నర్సయ్య, గండి నారాయణ, కేసిరెడ్డి నర్సారెడ్డి, పల్లి గంగాధర్, మాడిశెట్టి అభిలాష్, సూర యాదయ్య, మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్, అరవింద్, నవీన్ తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి.. సంక్షేమం.. ప్రభుత్వ ధ్యేయం

**- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ - కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు, ముదిరాజ్ సంఘాలు**

**సూర్య రుద్రంగి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి తో పాటు రాష్ట్రం లో అనేక పథకాలను అమలు చేస్తున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం మానాల గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ముదిరాజ్ కుల సంఘ సభ్యులు సుమారు 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ యూనియన్ చైర్మన్ తీపిరెడ్డి మోహన్ రెడ్డి తో కలిసి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి కాంగ్రెస్ పార్టీలోకి వివిధ పార్టీల నుండి పెద్ద ఎత్తున చేరికలు జరుగుతున్నాయన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంతో రాష్ట్రంలో ప్రజలు మరింత బాధ్యతను పెంచారన్నారు. కేటీఆర్ అన్నట్లుగా ఉప ఎన్నిక రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనకు రెఫరండంగా భావించామని దానికి జూబ్లీహిల్స్ ప్రజలు సంపూర్ణ మద్దతు తెలిపారు అన్నారు. పోలైన ఓట్లలో 50 శాతం ఓట్లు కాంగ్రెస్ పార్టీకి రావడం అంటే ఇదో చరిత్రగా భావించాలన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటారని మరోసారి రుజువైందన్నారు. రాష్ట్రంలో శ్రీరామ్ సాగర్, జూరాల, ఓఆర్ఆర్, ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ వంటి అనేక ప్రాజెక్టులు కాంగ్రెస్ పార్టీ నిర్మించిందని గత 60 సంవత్సరాలలో సుమారు 20 మంది ముఖ్యమంత్రులు చేయలేని అప్పు కేసీఆర్ పది ఏండ్లలో చేసి కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారన్నారు. మానాల రైతులు అడగగానే గ్రామంలో మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మక్కల కొనుగోల్లో పోడు భూముల పై వెసులు బాటు కల్పించామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకున్న ఇచ్చిన మాట కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నా మన్నారు. 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ఆర్టీసీ బస్ మహిళకు ఉచిత ప్రయాణం, ఆరోగ్య శ్రీ 10 లక్షలు వంటి అనేక సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధిని కూడా కొనసాగిస్తున్నామన్నారు. ముదిరాజలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముదిరాజ్ బిడ్డ వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇచ్చారని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ పీసరి తుక్కన్న, మాజీ ఏఎంసి డైరెక్టర్ తిక్క భూమయ్య, నాయకులు



జంగ జలంధర్, ఇండ్ల లస్మయ్య, జక్కు రాజారాం తోపాటు సుమారు 200 మంది ముదిరాజ్ కుల సభ్యులు, మహిళలు, యూత్ సభ్యులు చేరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమ్ము రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూం జలపతి నాయకులు జక్కు మోహన్, వంశీ, జక్కుల లక్ష్మీ నర్సయ్య, తూం రవీందర్, జూల దిలీప్, తరె మనోహర్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఎర్రం గంగ నర్సయ్య, గండి నారాయణ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,



